తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : రత్నం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

6 ఫిబ్రవరి 2025

సంపుటి : 226

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ


ప్రయాగ్‌రాజ్,

అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. -మిగతా 2 లో

# ఢిల్లీలో బీజేపీకే మొగ్గు

కాషాయ పార్టీకి పట్టంగట్టిన ఎగ్జిట్ పోల్స్



- మెజార్టీ సర్వే నివేదిక లు బిజెపి వైపు
- హొరాహూరి తప్పదు అంటున్న మరికొన్ని సంస్థలు
- కాంగ్రెస్ ఖాత తెరవడం కష్టమేనని స్పష్టికరణ
- ఢిల్లీలో ముగిసిన పోలింగ్.. మొదలైన ఉత్కంఠ
- గెలుపు ధీమాలో బిజెపి నేతలు...

న్యూఢిల్లీ

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని కొన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బుధవారం నిర్వహించగా, వీటి ఫలితాలు ఈ నెల 8న ప్రకటించనున్నారు. -మిగతా 2 లో




## క్రికెటర్ గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా

- అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

అండర్-19 మహిళా టీ20 క్రికెట్ వరల్డ్ కప్‌లో రాణించిన భద్రాచలానికి చెందిన క్రికెటర్ గొంగడి త్రిషను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎంను త్రిష మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా సీఎం ఆమెన శాలువాతో సత్కరించి రూ..కోటి నజరానాను ప్రకటించారు. భవిష్యత్‌లో భారత్ తరఫున మరిన్ని టోర్నీల్లో -మిగతా 2 లో



## ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ పోలింగ్

-8న ఓట్ల లెక్కింపును చేపట్టనున్న ఇసి

-మూడు ఆప్ నియోజకవర్గాలపైనే అందరి దృష్టి

న్యూఢిల్లీ,

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. 8న ఓట్ల లెక్కింపు జరుగనుంది. బిజెపి, ఆప్ హోరాహోరీగా ప్రచారం నిర్వహించి పోరాడాయి. ప్రస్తుతం ఢిల్లీలో ఏపార్టీకి మెజార్టీ వస్తుందనే సంగతి పక్కనపెడితే.. అందరి దృష్టి మూడేమూడు నియోజకవర్గాలపై ఉంది. -మిగతా 2 లో



## బీసీ కులగణన సర్వే తప్పుల తడక

- పార్లమెంట్ వేదికగా అబద్దాలు చెప్పిన రాహుల్
- అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి
- రాహుల్‌కు లేఖ రాసిన కేటీఆర్..

హైదరాబాద్,

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే -మిగతా 2 లో

## బీసీల జనాభాను తగ్గించామా?

### అందుకు ఆధారమేంది?



- బీఆర్ఎస్, బీజేపీలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ప్రశ్న
- తప్పుడు ప్రచారం చేసి ప్రజలను గందరగోళ పరచొద్దు
- బీసీ, ఎస్సీల దశాబ్దాల కల సాకారమైందని వ్యాఖ్య

-హైదరాబాద్

బీసీల జనాభాను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించిందా? మీ లెక్కేంది? అందుకు సంబంధించిన మీ వద్ద ఉన్న ఆధారమేంది? అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ప్రశ్నించారు. బీసీ, ఎస్సీల దశాబ్దాల కల సాకారమైందని చెప్పారు. అందువల్ల తప్పుడు ప్రచారం చేసి ప్రజలను గందగోళన పరచొద్దని విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, -మిగతా 2 లో

## కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు



- కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు
- కులగణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు
- కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు
- దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి

హైదరాబాద్,

కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే -మిగతా 2 లో

## హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

### 12 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం



హైదరాబాద్,

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకూ అరెస్టు చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ -మిగతా 2 లో



## టెట్‌లో తగ్గిన ఉత్తీర్ణత

- పేపర్-1లో 59.48 శాతం, పేపర్-2లో 31.21 శాతం అర్హత
- గతసారి కంటే పేపర్-1లో 7.65 శాతం, పేపర్-2లో 2.97 శాతం మంది తగ్గుదల
- ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా

హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో -మిగతా 2 లో

# బిసి కులగణన సర్వే తప్పుల తడక

(మొదటి తరువాయి)

పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్థావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశిరచే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య

ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మిరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ది పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్దాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

# బీసీల జనాభాను తగ్గించామా?

(మొదటి తరువాయి)

బీర్ల ఐలయ్య, ఈర్లపల్లి శంకర్, పార్టీ నాయకులు చరణ్‌కౌశిక్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో బీసీ కులగణన, ఎస్సీ వర్గకరణకు మోక్షం లభించిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీసీ కులగణన జరిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అనీ, బీహార్ లాంటి రాష్ట్రం కులగణన చేపట్టినా%ౌ% అది కార్యరూపం దాల్చలేదన్నారు. కుల గణన సర్వేపై ప్రతిపక్షాలు విమర్శలకు బదులు సలహాలు, సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కులగణనపై ప్రతిపక్ష, స్వపక్ష నేతల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు. బీసీల జనాభాను తగ్గించి చూపే ప్రయత్నం చేశారనడం సరైందికాదన్నారు. అన్ని అంశాలూ పరిగణనలోకి తీసుకుని పక్కాగా సర్వే చేసినట్టు చెప్పారు. 'ఏ లెక్కల ఆధారంగా కులగణన తప్పని అంటున్నారో ప్రతిపక్షాలు చెప్పాలి. మీరు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపండి. రాజకీయ నాయకుల ఉచ్చులో బీసీ సంఘాలు, నాయకులు పడవద్దు' అని విజ్ఞప్తి చేశారు. బీసీలను అణగదొక్కిన పార్టీలు, నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. బీసీ లెక్కలు తగ్గాయంటూ మాట్లాడుతున్న వారికి ప్రామాణికమేంటని ప్రశ్నించారు. తప్పుడు మాటలతో బీసీలను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. గత పదేండ్లలో బీసీలకు ఏం న్యాయం చేశారో బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీల జనాభా తగ్గించింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల ఆకాంక్ష నెరవేర్చ దంతో ప్రతిపక్షాలు కడుపుమంటతో అడ్డగోలుగా మాట్లాడుతున్నాయని విమర్శించారు. సమగ్ర కుటుంబ సర్వే మంచిదే అయితే దాన్ని ఎందుకు టేబుల్ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణనపై ఎవరికైనా అనుమానాలు ఉంటే అన్ని విషయాలూ మాట్లాడుకుంటామని సూచించారు. కాంగ్రెస్ నేతలు ఎంత చిన్నవారైనా, పెద్దవారైనా పార్టీ క్రమశిక్షణకు లోబడే ఉండాలని సూచించారు. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా కులగణనకు ఇంకా వివరాలు ఇవ్వకపోతే ఇప్పటికైనా ఇవ్వాలని కోరారు.

# కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

(మొదటి తరువాయి)

సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ పక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్దతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే పక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

(మొదటి తరువాయి)

ట్యాపింగ్ కేసులో చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును మాజీ మంత్రి ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు గతంలో విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయన్ను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా వాటిని పొగడిస్తూ ఈనెల 12 వరకూ అరెస్టు చేయవద్దని చెప్పింది. విచారణ సందర్భంగా ఈనెల 12న సీనియర్ లాయర్?తో వాదనలు వినిపిస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడువు కోరారు. కాగా, ఇదే కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మె?దట వారు నాంపల్లి కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో ఇద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పది నెలలుగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. రూ.లక్ష పూచీకత్తుతో రెండు షూరిటీలూ సమర్పించాలని ఆదేశించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సైతం సమర్పించాలని చెప్పింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్న దృష్ట్యా పోలీసులకు సహకరించాలని, సాక్షులను ప్రభావితం చేయె?ద్దంటూ భుజంగరావు, రాధాకిషన్ రావును హైకోర్టు ఆదేశించింది.

## టెట్‌లో తగ్గిన ఉత్తీర్ణత

(మొదటి తరువాయి)

విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా విడుదల చేశారు. టెట్ ఫలితాల్లో గతసారి కంటే ఈసారి ఉత్తీర్ణత తగ్గింది. గతేడాది నవంబర్ నాలుగున టెట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. గతనెల రెండు నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో రాతపరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే. టెట్‌కు 2,75,753 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. పేపర్-1ను ఎనిమిది విడతల్లో ఏడు భాషల్లో (తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ, తమిళం, బెంగాలీ) నిర్వహించామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేపర్-2ను 12 విడతల్లో ఏడు భాషల్లో (తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ, తమిళం, సంస్కృతం) నిర్వహించామని పేర్కొన్నారు. టెట్ పేపర్-1కు 94,327 మంది దరఖాస్తు చేయగా, 69,496 మంది పరీక్ష రాశారని వివరించారు. వారిలో 41,327 (59.48 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

# ఢిల్లీలో బీజేపీకే మొగ్గు

(మొదటి తరువాయి)

ఈ నేపథ్యంలో పోలింగ్ సమయం ముగిసిన తరువాత అంటే బుధవారం సాయంత్రం పలు సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్‌ను విడుదల చేశాయి. ఇందులో ఎక్కువ ఎగ్జిట్ పోల్స్ స్వల్ప తేడాతో బీజేపీ విజయం సాధిస్తుందని వెల్లడించాయి. పీపుల్స్ పల్స్ బీజేపీకి 51 నుంచి 60 సీట్లు, ఆప్‌కు 10 నుంచి 19 సీట్లు వస్తాయని తెలిపింది. పీపుల్స్ ఇన్‌సైట్ బీజేపీ కి 40 నుంచి 44, ఆప్‌కి 25 నుంచి 29 సీట్లు వస్తాయని తెలిపింది. పి-మార్క్ బీజేపీకి 39 నుంచి 49, ఆప్‌కు 21 నుంచి 31 సీట్లు వస్తాయని అంచనా వేసింది. జెవిసి ఎగ్జిట్ పోల్ బీజేపీకి 39 నుంచి 45, ఆప్‌కు 22 నుంచి 31 సీట్లు వస్తాయని తెలిపింది. చాణక్య స్ట్రాటజీస్ ఎగ్జిట్ పోల్ బీజేపీకి 39 నుంచి 44, ఆప్‌కు 25 నుంచి 28 సీట్లు వస్తాయని తెలిపింది. అయితే రెండు సంస్థలు ఈ ఎన్నికల్లో ఆప్ విజయం సాధిస్తాయని అంచనా వేశాయి. వీ ప్రెసిడే ఆప్‌కు 46 నుంచి 52 సీట్లు, బీజేపీకి 18 నుంచి 23 సీట్లు వస్తాయని తెలిపింది. మైండ్ బ్రింక్ ఆప్‌కు 44 నుంచి 49 సీట్లు, బీజేపీకి 21 నుంచి 25 సీట్లు వస్తాయని అంచనా వేసింది. కాగా, ఈ ఎగ్జిట్ పోల్స్‌ను ఆప్ తిరస్కరించింది. సర్వే సంస్థలు ఆప్ ప్రభుత్వ పనితీరును తక్కువగా అంచనా వేశారని విమర్శించింది. ఆప్ జాతీయ అధికార ప్రతినిధి రీనా గుప్తా మాట్లాడుతూ 'గతంలోనూ అంటే 2013, 2015, 2020ల్లోనూ మీరు ఏ ఎగ్జిట్ పోల్ చూసినా ఆప్‌నకు తక్కువ సీట్లు వస్తాయనే చెప్పారు. కానీ నిజమైన ఫలితాల్లో ఆప్‌కు అంతకంటే ఎక్కువ సీట్లు వచ్చాయి' అని తెలిపారు. కాగా, మరో వైపు బీజేపీ ఈ ఎగ్జిట్ పోల్స్‌ను స్వాగతించింది. పోల్స్‌ను మార్పునకు సూచనగా పేర్కొనారు

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

(మొదటి తరువాయి)

తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్ వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

## క్రికెటర్ గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా

(మొదటి తరువాయి)

పాల్గొని ఆడాలని సీఎం ఆకాంక్షించారు. టీ20 ప్రపంచకప్ సభ్యురాలైన ధృతి కేసరితో పాటు టీమ్ హెడ్‌కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినికి రూ.10లక్షల చొప్పున నజరానాను సీఎం రేవంత్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ క్రీడా చైర్మన్ శివ సేనారెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి షహనవాజ్ ఖాసీం, సోని బాలా దేవి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ పోలింగ్

(మొదటి తరువాయి)

ఈ మూడు నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఈ మూడు నియోజవర్గాల్లో అధికార ఆప్‌కు చెందిన ముగ్గురు కీలక నేతలు పోటీచేయడంతో ఈ నియోజకవర్గాలపై ఆసక్తి నెలకొంది. మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ప్రస్తుత ముఖ్యమంత్రి అతిషి, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో ఫలితం ఎలా ఉండబోతుందనే ఉత్కంఠ కొనసాగు తోంది. అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఈజీగా గెలుస్తారని కొందరు రాజకీయ పండితులు అంచనా వేస్తుండగా ఈ రెండు నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని చెప్పేవాళ్లు లేకపోలేదు. దీంతో ఈ మూడు నియోజకవర్గాల ఓటర్లు ఎలాంటి తీర్పునిచ్చారనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. గత మూడు ఎన్నికల్లో వరుసగా ఇదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుస్తూ వస్తున్న కేజ్రీవాల్ నాల్గవసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 2020లో 21వేల687 ఓట్ల మెజార్టీతో గెలిచిన కేజ్రీవాల్ ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ నుంచి గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఢిల్లీ మాజీ సీఎం షీలాదీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ ఇదే నియోజకవర్గం నుంచి పోటీచేస్తుండగా.. బీజేపీ నుంచి పర్వేష్ సింగ్ వర్మ పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి బలమైన అభ్యర్థి పోటీలో ఉండటంతో ఓట్లు చీలి బీజేపీ అభ్యర్థి గెలుస్తారనే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు కొందరు వ్యక్తం చేస్తున్నారు. విజయంపై ధీమాగా ఉన్నప్పటికీ అరవింద్ కేజ్రీవాల్‌ను మరోవైపు ఓటమి భయం వెంటాడుతుందనే ప్రచారం జరుగుతోంది. కేజ్రీవాల్ ఓడిపోతే మాత్రం రాజకీయంగా ఆయనకు గట్టి ఎదురుదెబ్బగా భావించాల్సి ఉంటుంది. ఢిల్లీ సీఎం అతిషి కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్నారు. ఆమె ఈ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ ఎదుర్కొన్నారు. కాంగ్రెస్ బలమైన అభ్యర్థిని నిలబెట్టడంతో ఆమెకు కొంత ఇబ్బంది ఏర్పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అల్కాలంబ కాంగ్రెస్ నుంచి, రమేష్ బిదురి బీజేపీ నుంచి పోటీచేస్తున్నారు. రమేష్ బిదురి బీజేపీ నుంచి గతంలో ఎంపీగా పనిచేశారు. ముగ్గురు బలమైన అభ్యర్థులు కావడంతో ఈ నియోజకవర్గంలో గెలుపు ఎవరిని వరిస్తుందనేది ఉత్కంఠ రేపుతోంది. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ కీలక నేత మనీష్ సిసోడియా ఈసారి తన నియోజకవర్గాన్ని మార్చుకున్నారు. ప్రతాప్‌గంజ్ నుంచి గత ఎన్నికల్లో పోటీచేసిన సిసోడియా ఈసారి జంగ్‌పుర నుంచి బరిలో దిగారు.

# గుండెపోటుతో జూకంటి రాజమౌళి మృతి

- దుఃఖంలో కూడా నేత్రదానం చేసి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం
-ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు..!
-అభినందించిన సదాశయ ఫౌండేషన్,గాండ్ల సంఘం ప్రతినిధులు



హైదరాబాద్,5ఫిబ్రవరి,తరంగాలు: కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ రోడా మేస్త్రి నగర్లో నివసించే జూకంటి రాజమౌళి (70)రిటైర్డ్ సూపర్డెంట్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మంగళవారం రాత్రి గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు.బంధువుల అందరితో కలిమిడిగా ఉంటూ అందరి మన్ననలు పొందారు. గుండెపోటుతో మంగళవారం రాత్రి ఆయన మృతి చెందగా, తన నేత్రాలను ఇద్దరు అంధులకు దానం చేసి వారికి వెలుగులు ప్రసాదించి.. మరణంలో కూడా అందరికీ స్ఫూర్తిని చాటుకున్నారు.వారి నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపును ప్రసాధించవచ్చని, మృతుని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరకు లింగమూర్తి అవగాన కల్పించారు.దింతో స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకరించారు. అల్లా బాబు ఆధ్వర్యంలో మృతుని నేత్రాలను సేకరించిన టెక్నీషియన్ కిరణ్ హైదరాబాద్ లోని వాసన్ ఐ ఇనిస్ట్యూట్ కు తరలించారు. ఇంటి పెద్దను కోల్పోయిన దుఃఖంలో కూడా అతని నేత్రాలను దానం చేసిన భార్య సరస్వతి,కూతుర్లు అల్లుళ్ళు విజయ- శ్రీధర్ , సోనీ - నవీన్ కుమార్, తొడల్లుడు అల్లబాబు, తమ్ముళ్ళు ఆంజనేయ ప్రసాద్, జగన్నాథం, సత్యనారాయణ, బావమరిది సదానందం లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కె.ఎస్.వాసు,గాండ్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి.నాగేందర్, అధ్యక్షులు జూపల్లి నరేష్, అంజయ్య,లక్ష్మణ్, శివ,విట్టల్ తదితరులు అభినందించారు.

# అద్దెకు ఆర్టీసీ బస్సులు

-వివాహాది శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులు అద్దెకు ఇవ్వబడును
-ప్రైవేట్ వాహనాల కన్నా తక్కువ ధరలకు బస్సులు వస్తాయి...
-ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
-ఉమ్మడి నల్గొండ జిల్లా రీజనల్ మేనేజర్ కె.జానీ రెడ్డి



మిర్యాలగూడ ఆర్సి, 5ఫిబ్రవరి, తరంగాలు: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నల్గొండ రీజియన్ నందు అన్ని డిపోలలో వివాహాది శుభకార్యాలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులు అందజేస్తామని ఉమ్మడి నల్గొండ జిల్లా రీజనల్ మేనేజర్ కె.జానీ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రీజియన్ లో పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్,డీలక్స్,సూపర్ లగ్జరీ బస్సులను అద్దెకు తీసుకోవచ్చున్నారు.ప్రతి కిలోమీటర్ పై గతంలో కంటే రూ.7 తగ్గింపు ఉందని, 6 గంటల వెయిటింగ్ చార్జ్ మినహాయింపు ఉంటుందన్నారు.ప్రైవేట్ వాహనాల కన్నా తక్కువ ధరలకు బస్సులు వస్తాయని, డ్రైవర్ బత్తా కట్టనవసరం లేదని,అనుభవజ్ఞులైన డ్రైవర్లచే,సౌకర్యవంతమైన అధునాతన టెక్నాలజీ ఉన్న కొత్త బస్సులు చెప్పిన చోట నుండి ఎక్కడికైనా ఎన్ని గంటలకైనా అద్దెకు తీసుకోవచ్చని చెప్పారు. బస్సు బుకింగ్ చేసుకోవడానికి సమీప డిపోలను సంప్రదించాలని తెలిపారు. వివరాలకు నల్గొండ: 9959844918, సూర్యాపేట:7989225791, మిర్యాలగూడ:7382833790, కోదాడ: 7780433533, దేవరకొండ:7382833031, యాదగిరిగుట్ట:9885103165, నార్కెట్ పల్లి : 9848584198 ఈ నెంబర్లను సంప్రదించాలాన్నారు.

# కులగణన పై తీన్మార్ మల్లన్న వైఖరిని ఖండిస్తున్నాం

-టిపిసిసి గీతసెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్



వరంగల్ ప్రతినిధి,5ఫిబ్రవరి, తరంగాలు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కులగణన పత్రాలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దహనం చేయడం పట్ల టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ స్పందించారు. కాంగ్రెస్ పార్టీపై తీన్మార్ మల్లన్న తన వైఖరి ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కులగణనపై తీన్మార్ మల్లన్న వైఖరిని ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీపై గెలిచి ఎమ్మెల్సీగా ఉన్న తీన్మార్ మల్లన్న కులగణన పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీలో ఉన్నారో లేదో స్పష్టం చేయాలని వెంకటరమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# మోత్కూర్ మున్సిపాలిటీ ప్రజల ఆవేదన

పట్టణంలోని గల్లీలకు వెళ్ళే దారుల్లో చేసిన గుంతలను పూడ్చాలి





ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 05(తరంగాలు): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో గత నెల రోజుల క్రితం రోడ్డుకు ఇరువైపులా మోరిలా నిర్మాణాలు చేయగా అందులో వివిధ గల్లీలకు(సందులకు )వెళ్లకుండా నిర్మాణాలు చేసి ఎక్కడికి అక్కడే పనులు నిలిపివేసినను పట్టించుకోని మున్సిపల్ అధికారులు. ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు మోరపెట్టుకున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యతం చేస్తున్నారు.ప్రజాప్రతినిధులు అయిన పట్టించుకుని గుంతలను పూడ్చేవిదంగా ప్రయత్నించాలని ప్రజలు కోరుతున్నారు.

# సువాలి ఉద్యోగులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ



ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 05(తరంగాలు): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని సువాలీ ఎస్టేట్లో జ్యూక్షియో డేటా కన్సోలేషన్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 900 మంది ఉద్యోగస్తులను అకారణంగా సంస్థ యజమాన్యం తొలగించడం దారుణమని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు.బుధవారం రోజు ఉద్యోగస్తుల సమస్యలను స్థానిక అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు వినతి పత్రం ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ యజమాన్యం ఉద్యోగస్తులను మహిళలు అని చూడకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ ఎలాంటి నోటీసులు లేకుండా వారిని ఉద్యోగం నుండి తొలగిస్తున్నామని బలవంతంగా సంతకాలు చేయించి వారి మెయిల్ పాస్వర్డ్ లను తీసుకొని స్వచ్ఛందంగా ఉద్యోగాలను విరమిస్తున్నట్లు రాతపూర్వక ఒప్పంద పత్రాలను తయారు చేసి ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. వెంటనే యజమాన్యంపై చట్టరీత్యా ఉద్యోగస్తులకు రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను కల్పిస్తూ తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ నాయకులు షేక్ రియాజ్, సాజిద్, సోహెల్, ఫయాజ్, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 5,(తరంగాలు ): మండలంలోని తిడుగు గ్రామం ఆకేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్నారాన్న సమాచారం మేరకు తిడుగు ఆకేరు వాగు పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ చేస్తుండగా, ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకతో ఉన్న ట్రాక్టర్ ను సీజ్ చేసి వ్యక్తి పై కేసు నమోదు.

## 71వ కబాడీ సీనియర్ మెన్ ఛాంపియన్షిప్ ప్రీ కోటర్ ఫైనల్ లో పెద్దపెల్లిపైన యాదాద్రి ఘనవిజయం



ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 05(తరంగాలు): యాదాద్రి భువనగిరి జిల్లా కబాడీ మెన్ ఛాంపియన్షిప్ ప్రీ కోటర్ ఫైనలలో యాదాద్రి కబాడీ జట్టు అదిలాబాద్ జిల్లా ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరుగుతున్న 71 వ కబాడీ సీనియర్ మెన్ ఛాంపియన్షిప్ లో భాగంగా ప్రీ కోటర్ ఫైనల్ లో పెద్ద పెల్లి పైన (28/36)10, పది పాయింట్లుతోని,మరో మ్యాచ్లో ములుగుపై (23/55)32 పాయింట్స్ తో ప్రీ కోటర్ ఫైనల్స్ కు చేరుకున్న సందర్భంగా వారిని కబాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్ యాదవ్, కోశాధికారి గంధమాల కుమార్, సహాయ కార్యదర్శి చిందం విజయ్ కుమార్ , అభినందనలు తెలిపారు. ఇట్టి జట్టుకు పూల చంద్రకుమార్ (కెప్టెన్) వెంకట్ యాదవ్, లింగస్వామి, వెంకటేష్, ఆదిత్య, వరుణ్ గౌడ్, ఆనంద్, అజయ్, శివ, కర్ణాకర్, రమేష్, అశోక్ మరియు మేనేజర్ మహేష్ పాల్గొన్నారు అని యాదాద్రి భువనగిరి జిల్లా కబాడీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పత్రికలకు తెలిపారు.

## తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

-రెడ్డి సంఘం మండల నాయకులు సోలిపురం వెంకట్ రెడ్డి



ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 05(తరంగాలు): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో రెడ్డి సంఘం మండల నాయకులు సోలిపురం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ లో నిర్వహించిన బీసీ సభలో శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బయట తిరగనివ్వమని ఖబడ్దార్ మల్లన్న అని హెచ్చరించారు . శాసన మండలి సభ్యుని హోదాలో ఉండి రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు . ప్రజాస్వామ్య దేశంలో కుల రాజకీయాలకు తావులేదని అన్నారు . సమర్థవంతమైన నాయకునికే పట్టం కడుతారు తప్ప కులాలను చూసి పదవులు రావు అని అన్నారు . బీసీ ముసుగులో రాజకీయాలు చేస్తున్న తీన్మార్ మల్లన్నకి తగిన బుద్ధి చెప్పాలని రెడ్డి సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారు .

# రాజపేట మండల రైతుల ఆందోళన



ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 05(తరంగాలు): యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల రైతులు బుధవారం రోజు ఆందోళన కార్యక్రమం చేపట్టారు.కాళేశ్వరం జలాలతో గొలుసుకట్టు చెరువులు నింపి సాగు జలాలు అందించాలని రాజాపేట మండలంలోని మల్లేగూడెం చెరువులో నిరసన చేపట్టిన రైతులు. లేకుంటే ప్రభుత్వం పై పోరాటం చేస్తామని తెలిపిన మండల రైతు జేఏసీ నాయకులు.

## ఘనంగా కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడి జన్మదినం

జన్మదినోత్సవం జరుపుకుంటున్న బోలగాని జయరాములు గౌడ్



ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 05(తరంగాలు): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో సాయి శివ ఫంక్షన్ హాల్ లో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు జన్మదిన సందర్భంగా శాలువాగప్పి కేక్ కట్ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి రమణ ఉపాధ్యక్షులు పి వెంకట నరసయ్య యాదగిరిగుట్ట మున్సిపల్ మాజీ చైర్మన్ ఎరుకల సుధా హే మహేందర్ గౌడ్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు సీసా శ్రీనివాస్ గౌడ్ సమ్మె గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మె గౌడ్ సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రివేళలో రోడ్లపై తిరుగుతున్న 10 మందిపై కేసు నమోదు

**-నగరంలో విస్తృతంగా పోలీసు తనిఖీలు**

**-ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 5(తరంగాలు) ఖమ్మం :** పని లేకుండా అర్ధరాత్రి సమయాల్లో రోడ్లపై వాహనాలతో తిరుగుతున్న 10 మంది యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.బహిరంగ మద్యపానం,పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్,రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం, బర్త్ డేల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా,జైలు శిక్ష కూడా పడే అవకాశాలుఉన్నాయన్నారు. ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన చట్ట వ్యతిరేక,అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, సిటీ పోలీస్ యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు.రాత్రివేళలో నిర్జన ప్రదేశాల్లో,వీధుల్లో సంచరించడం,వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఘర్షణలకు దిగడం,ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

# ర్యాష్,మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఖమ్మం ట్రాఫిక్ పోలీస్



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 5(తరంగాలు) ఖమ్మం :** ర్యాష్ డ్రైవింగ్,మైనర్ డ్రైవర్లు అధిక సంఖ్యలో పట్టుబడుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు నగరంలో తనిఖీలు ముమ్మరం చేశారు.ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం మత్తులో వాహనాలను నడపడం ఒకటైతే మరొకటి ర్యాష్ డ్రైవింగ్ అని,అదేవిధంగా మైనర్లు బైకులు,కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు.గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి,తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని,ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి,వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు.కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు.కొందరుయువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటినిఅమర్చుతూ..పాదచారులను భయభ్రంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని,అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు.అదేవిధంగా లైసెన్సు,నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని,నంబర్ ట్యాంపారింగ్ కలిగిన,నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆలేరు టిఆర్ఎస్ యువజన నాయకులు ఎలుగుల శివ జన్మదినోత్సవం



**ఆలేరుఆర్సీ, ఫిబ్రవరి 05 (తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో బుధవారం రోజు టిఆర్ఎస్ యువజన నాయకులు ఎలుగల శివ పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా డీలర్స్ అసోసియేషన్ స్టేట్ జెనరల్ సెక్రటరీ కందుల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలలో పాల్గొన్న జంపాల శ్రీను, కందుల శ్రీకాంత్, మంగ అరవింద్, కట్కామ్ వెంకటేష్, ఎలుగాలా నరేష్,కూడికల శ్రీకాంత్, ఫయాజ్,తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది





**తరంగాలు/సంగెం**

మాదిగ, మాదిగ ఉపకులాల కలసాకారమైంది అసమానతలను సరి చేయడమే వర్గీకరణ ముఖ్య ఉద్దేశం వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదు షెడ్యూల్ కులాలలో ఉన్న అందరం కూడా అన్నదమ్ములమే వర్గీకరణ సాధించేవరకు ఉద్యమానికి నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగ కి అభినందనలు షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతోపాటు షెడ్యూల్ కులాలను ఏ.బీ.సీ కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ మాదిగ ఉపకులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సంగెం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చోల్లేటి మాధవ రెడ్డి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగఫలాలు, రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అమలు కావాలని అన్ని వర్గాలకు అందాలని గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమం జరిగిందని తెలిపారు. దండోరా ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో పాటు సమాజమంతా కూడా సంఘీభావం తెలిపిందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలిపినా కొన్ని న్యాయపరమైన సమస్యల వల్ల వర్గీకరణ కాలేదని వెల్లడించారు. 2024 ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని, ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మశాసనం రాజ్యాంగానికి లోబడి వర్గీకరణ చేపట్టవచ్చని వెల్లడించిందని తెలిపారు. తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ స్పందించి కేబినెట్ సబ్ కమిటీని వేసి, దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ఏకసభ్య కమిషన్ వేశారని అన్నారు. ఏకసభ్య కమిషన్ కేబినెట్ సబ్ కమిటీకి అందజేసిన నివేదికను సబ్ కమిటీ ఆమోదించి నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించడమే కాకుండా ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతు తెలిపారని అన్నారు. చేవెళ్ల సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే షెడ్యూల్ కులాలకు 18 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించారని కాబట్టి జనాభా ప్రాతిపదికన తక్షణమే షెడ్యూల్ కులాల రిజర్వేషన్లను 15% నుండి 18 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది మాకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఎవరో బిక్ష పెట్టాల్సిన అవసరం మాకు లేదని స్పష్టం చేశారు. మా హక్కును మాత్రమే మేము అడుగుతున్నామని జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచి ఏమాత్రం కాలయాపన లేకుండా తక్షణమే అమలుకు కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాని సమయంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి వర్గీకరణను అమలు చేసే ప్రణాళికను రూపొందించడం సంతోషించదగిన విషయమని తెలిపారు. దేశంలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎవరైతే వెనుకబడి ఉన్నారో, అనేక దశాబ్దాలుగా అణిచివేయబడి ఉన్నారో, గ్రామాలలో అంటరానితనాన్ని అనుభవిస్తున్నారో, అవమానాలు భరిస్తున్నారో వాళ్లందరికీ జీవితంపై భరోసా కల్పించేందుకు రాజ్యాంగంలో విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి సమానత్వాన్ని సాధించే దిశగా రిజర్వేషన్లు పొందుపరచడం జరిగిందని వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనందరికీ ఆరాధ్య దైవమని అన్నారు. రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు సంక్రమించడం ద్వారానే ఈరోజు దళితుల జీవితాల్లో వెలుగులను నిండాయని తెలిపారు. 30 ఏళ్ల పాటు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమానికి నాయకత్వం వహించి అనేక రకాల ఒడిదుడుకులను ఎదుర్కొని వర్గీకరణ సాధించేంతవరకు ఉద్యమానికి నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగకి అభినందనలు తెలియజేశారు. 30 సంవత్సరాల మా పోరాటానికి, సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తూ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్, వరంగల్ మార్కెట్ డైరెక్టర్ లు అచ్చ నాగరాజు, నరసింహ నాయక్, మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆగపాటి రాజు ఏపీ ఆర్ , మాజీ సర్పంచ్ ఇండ్ల రవికుమార్, బుల్లబోయిన కిషోర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండేటి రాజకుమార్ , బీసీ సెల్ అధ్యక్షులు గోపతి రవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీలాసాగరం వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గుండేటి శ్రీకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అప్పాల కవిత, ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆగపాటి రామకృష్ణ, కుంటపల్లి గ్రామ అధ్యక్షులు పెంతల ప్రతాప్ రెడ్డి, జొన్న రమేష్, తదితరులు హాజరవడం జరిగింది.

# దివ్యాంగుని కన్నీళ్ళు తూడ్చిన సహస్ర ఫౌండేషన్...!!

**-మంచానికే పరిమితమైన వికలాంగునికి వీల్ చైర్ వితరణ...**

**మహబూబాబాద్, (ఫిబ్రవరి 5 ) తరంగాలు:** మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని బాబునాయక్ తండాకు చెందిన నరేష్ పుట్టుకతోనే దివ్యాంగుడు.. పుట్టుకలోనే పోలియోరావడంతో కాళ్ళు, చేతులు లేకుండా కదలలేని స్థితిలో మంచానికే పరిమితమైనాడు. తల్లిదండ్రులు మరణించడంతో నరేష్ పెద్దమ్మ అన్నీ తానై ఆ.. దివ్యాంగున్ని పోషిస్తుంది. ఆదుకునే వారికోసం అనేకమందికి మొరపెట్టుకుంది. ప్రభుత్వం ఇచ్చే వికలాంగుల పెన్షన్ తప్ప మరో సహాయం మాత్రం అందలేదు. కనీసం బయటకు, లోపలకు తీసుకువెళ్ళడానికి వీల్ చైర్ అయినా ఇప్పించండంటూ ప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిరిగినా పలితం దక్కలేదు. కొందరు మిత్రుల ద్వారా బాబునాయక్ తండాకు చెందిన నరేష్ దీనపరిస్థితిని తెలుసుకున్న వరంగల్ లోని సహస్ర ఫౌండేషన్ బాధ్యులు స్పందించారు. విషయం తెలిసి 24గంటలు కూడా తిరగకుండానే వరంగల్ నుంచి



వారు నేరుగా బుధవారం మహబూబాబాద్ లోని బాబునాయక్ తండాలో ఉన్న నరేష్ వద్దకు వీల్ చైర్ తో సహా చేరుకున్నారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ చేతులమీదుగా వీల్ చైర్ ను నరేష్ కు అందజేసారు. ఎంతోమంది తెలిసిన నాయకులకు, పెద్దవాళ్ళకు, గవర్నమెంట్ సార్ లకు చెప్పాం అంతా చూద్దాం అన్నారే కానీ సహాయం చేసింది లేదంటూ నరేష్, ఆయన పెద్దమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు. ఏ..తల్లి బిడ్డలో మా..బాధ, అవసరం తెలుసుకొని వంద కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి వీల్ చైర్ ఇచ్చారు. మీరు నిండునూరేళ్ళు చల్లంగ బ్రతకాలి బిడ్డ అంటూ సహస్ర ఫౌండేషన్ బాధ్యులను దీవించారు. ఈ.. సందర్భంగా మాట్లాడిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... గతంలోనూ సహస్ర ఫౌండేషన్ వరంగల్ జిల్లాలో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టిందని, పుట్టు దివ్యాంగునికి వీల్ చైర్ విరాళంగా ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆశీస్సులు అందజేసారు. మరింత మంది దాతలు స్పందించి నరేష్ కు సహాయం చేయాలని కోరారు. ఈ.. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, సహస్ర ఫౌండేషన్ బాధ్యులు అజ్మీర్, ప్రవీణ్, భరత్, రాజు, వినయ్, శివ, విష్ణు వర్ధన్, మణిదీప్, బాబునాయక్ తండావాసులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-ఐ హెచ్ ఆర్ సి. జిల్లా అధ్యక్షులు.విజయ్ కుమార్**

**నల్లబెల్లి / ఫిబ్రవరి 5, తరంగాలు:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజనం నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఐ హెచ్ ఆర్ సి. వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ అలాగే ఐ హెచ్ ఆర్ సి. వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర. డిమాండ్ చేశారు.బుధవారం



పాఠశాలను సందర్శించారు ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులను మెను విషయాలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు నూతన మెనూ కచ్చితంగా అమలు చేయాలని భోజనం తయారు కోసం నాణ్యమైన వస్తువులను వినియోగించుకోవాలని సూచించారు పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ తో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కోసం తయారు చేసిన వంట పదార్థాలను పరిశీలించారు వంట వంట సిబ్బంది సుచి శుభ్రతతో ఉండాలని పరిశుభ్రత పాటించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

**-కల్లెపెల్లి రఘువరన్**



**నల్లబెల్లి / ఫిబ్రవరి 5,తరంగాలు:** ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు అందించాలని ప్రభుత్వం మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లేపల్లి రఘువరన్ అన్నారు. బుధవారం నల్లబెల్లి మండల పరిషత్ కార్యాలయం లో ఈ పంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లు ఎంపీడివో నరసింహ మూర్తి, ఎంపివో పసర గొండ రవిలకు ఈ పంచాయతీ ఆపరేటర్ల వేతనాల చెల్లింపుల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ. గ్రామపంచాయతీకి సంబంధించిన ప్రతి వివరం ఆన్లైన్లో నమోదు మేము నమోదు చేస్తాము ఒక్కో కంప్యూటర్ ఆపరేటర్కు 9 నుండి 10 గ్రామపంచాయతీల విధులను క్లస్టర్ వారీగా చూసుకుంటున్నాము పంచాయతీరాజ్ శాఖలో 2015లో ఈ పంచాయతీ వ్యవస్థ ప్రారంభమైన నుండి గ్రామపంచాయతీకి సంబంధించిన జనన, మరణ నమోదులు, టాక్స్ వివరములు, అనుమతులు, వృత్తి, వ్యాపార లైసెన్స్ జారి, అలాగే గ్రామ పంచాయతీకి సంబంధించిన చెక్కులు జారి,ఆన్లైన్ లావాదేవీలు, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, ఈ పంచాయతీ పోర్టల్లో గ్రామపంచాయతీ వివరములు నమోదు నెలవారీగా రిపోర్టులు క్రోడీకరణ, ఈ గ్రామ స్వరాజ్ పోర్టల్లో గ్రామపంచాయతీ వివరములు నమోదు, ఆన్లైన్ ఆడిట్, నెలవారి మాస నివేదికలు తయారు వంటి సేవలు గ్రామాలలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు నిర్విరామంగా చేస్తున్నాం అంతే కాకుండా ఎన్నికల సమయంలో, డేటా ఎంట్రీ చేస్తాముప్రభుత్వానికి సంబంధించిన ప్రతి పనిలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వపరంగా వారికి కనీస గుర్తింపు లేకుండా ఉన్నారు ప్రజాపాలన డాట ఎంట్రీ మొత్తం చేశాము రీసెంట్ గా టి పోల్ లో వచ్చిన ఓట్లను వార్డుల వారీగా రాత్రి పగలు ఆన్లైన్ నమోదు చేశాము సకాలంలో రిపోర్టు ఇవ్వాలని ఉన్నతాధికారుల ఆదేశానుసారం రాత్రి పగలు అని తేడా లేకుండా కష్టపడుతున్నాము.గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రానికి జాతీయస్థాయిలో పంచాయతీ వార్డులు వస్తున్నాయంటే దానికి మూల కారణం మేమే అయినప్పటికీ మాకీ కనీస ఉద్యోగ భద్రత లేకుండా శ్రమకు తగిన వేతనం లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నాము గతంలో పంచాయతీ కార్యదర్శులు సమ్మెబాట పట్టినప్పటికీ గ్రామపంచాయతీ సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉన్నతాధికారుల ఆదేశానుసారం విధులు నిర్వహించాము ఇప్పటికైనా ప్రభుత్వం మమల్ని గుర్తించి గ్రీన్ ఛానల్ ద్వారా మాకు వేతనాలు అందించాలి అన్నారు మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర బాద్యులు మార్త నరేష్ సాటిక రజిని కాంత్ రెడ్డి, నాగరాజు అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**నర్సింహులపేట ,(ఫిబ్రవరి 5) తరంగాలు:** బీసీ కులగణన మరియు ఎస్సీ వర్గీకరణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గము ఆమోదించి,శాసనసభలో బిల్లు ప్రవేశ పెట్టదానికి సిద్ధంగా ఉన్న శుభ సందర్భంగా..కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలోని అంబేద్కర్ అంబేద్కర్ సెంటర్ వద్ద ,రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణనకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు క్యాబినెట్ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను పట్టించుకోలేదు కానీ, ఇప్పుడు సవితి తల్లి ప్రేమను వలకబోస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ బొబ్బ స్వామిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ , ముస్లిం మైనార్టీ మండల, అధ్యక్షులు మహబూబ్ ఖాన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్ సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, దేవిలాల్ , బాలే ఐలయ్య , చల్ల మధు, శ్రీనివాసరావు , గాడి పెల్లి శ్రీను,మాజీ యూత్ అధ్యక్షులు చిర్ర సతీష్ , గౌని యాదగిరి , దొంతు భద్రయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు డప్పు కాటి వెంకన్న, అనిల్, గుగులోతు రవి ,కాస యాకయ్య , నిమ్మల శీను , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పరామర్శ

**-కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం నాయకులు భూక్యా రామోజీకి పితృవియోగం**





**వర్ధన్నపేట,05ఫిబ్రవరి,తరంగాలు:** కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం మండల నాయకులు భూక్యా రామోజీ కి పితృవియోగం జరగింది. వర్ధన్నపేట మండలంలోని రామోజీ కుమ్మరిగూడెం తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం మండల నాయకులు భూక్యా రామోజీ తండ్రి భూక్యా నిమ్మా నాయక్(80) మంగళవారం రాత్రి మృతి చెందారు.విషయం తెలిసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ శ్రేణులను ఆదేశించడంతో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జెడ్పీటీసీ, ఐనవోలు దేవస్థాన కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రతి బానుప్రసాద్ లు మృతుని స్వగృహానికి చేరుకొని భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల రాములు, మాజీ సర్పంచ్ భూక్యా మంగ్యా,దేవస్థాన డైరెక్టర్ భీమా నాయక్,మాజీ ఎంపీటీసీ సూరారాపు నిరంజన్,భూక్యా మల్లు,భూక్యా శంకర్, ఉప్పునూతల దేవేందర్,భూక్యా చిన్న శంకర్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు తూల్ల రవి,తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్య మంచి భవిష్యత్తుకు పునాది

**కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ గొడిశాల శ్రీనివాస్**



**వర్దన్నపేట,05ఫిబ్రవరి,తరంగగాలు:** క్రమశిక్షణతో కూడిన విద్య అంటే,విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణను కూడా అందించడమని,విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందించడం వల్ల, వారిలో విలువలు,భాధ్యత,దేశం పట్ల భక్తి వంటివి పెరుగుతాయని కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ గొడిశాల శ్రీనివాస్ అన్నారు.ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుకున్న పిట్టల గణేష్ ఉన్నత చదువులు చదువుకొని భద్రాద్రి కొత్తగూడెం జోన్ పరిదిలో ఆర్ అండ్ బి విభాగంలో టెక్నికల్ ఆఫీసర్ గా ఉద్యోగం పొందడం హర్షించదగ్గ విషయమని అభివర్ణించారు.ఈ సందర్భంగా గణేష్ ను ఉపాధ్యాయ బృందంతోపాటు విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

# జాతీయ రహదారి అలైన్మెంట్ మార్చాలంటూ గిరిజన రైతుల ఆందోళన



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 05 (తరంగాలు)** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పంటపొలాల్లో నుంచి వెళ్తున్న వలిగొండ, టు భద్రాచలం. జాతీయ రహదారి అలైన్ మెంట్ మార్చాలంటూ సర్వే అధికారులను అడ్డుకొని... రహదారి పై భూ నిర్వాసిత గిరిజన రైతులురాస్తారోకో నిర్వహించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని సాలార్ తండాలో చోటు చేసుకుంది.గిరిజన రైతులు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.జాతీయ రహదారి నిర్మాణానికి రెవిన్యూ అధికారులు, పోలీసు బలగాలతో సర్వే చేసేందుకు సాలార్ తండాకు రాగా విషయం తెలుసుకున్న గిరిజన రైతులు అక్కడికి చేరుకొని బలవంతంగా మా భూములు లాక్కోవద్దంటూ సర్వే ను అడ్డుకొని రహదారి పై రాస్తారోకో తో ఆందోళన చేపట్టారు.దీంతో రహదారి పై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి రాకపోకలు స్తంభించాయి. మూడు గంటల పాటు సర్వే నిర్వహించే అధికారులు వేచిచూశారు.ఈ సందర్భంగా పలువురు గిరిజన రైతులు మాట్లాడుతూ.... తమ జీవనాధారమైన భూములను బలవంతంగా ప్రభుత్వం గుంజుకుంటుందని ఆరోపించారు. మా భూములను వదులుకునే ప్రసక్తి లేదని... గతంలో నిర్వహించిన సర్వే ప్రకారం జాతీయ రహదారి నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ఉన్న అధికారులు స్పందించి ఈ జాతీయ రహదారి అలైన్మెంట్ మార్చాలని గిరిజన రైతులు కోరారు. .........బైట్స్01.సుభాషిణి....గిరిజన మహిళా రైతు...02. కళ్యాణ్...గిరిజన రైతు....

# గుడి నిర్మాణానికి జాటోత్ హుస్సేన్ నాయక్ 25,000 రూపాయల ఆర్థిక సహాయం



**కేసముద్రం,ఫిబ్రవరి 5, (తరంగాలు)** బ్రహ్మంగారి గుడి తండలో నిర్మించబోయే దుర్గమ్మ తల్లి గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా 25,000 రూపాయలను జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రమేష్, బోగోజు నాగేశ్వర చారి, పొదిల నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, భూక్య రవి, తేజావత్ పవన్, గుగులోత్ బోజ్య, గుగులోతు భీమ నాయక్, బానోత్ బాలునాయక్, బానోత్ వెంకన్న నాయక్, బానోత్ సంపత్, బాదావత్ సుమన్ నాయక్, సురేష్ ,వెంకన్న, నరేష్ కుమార్,పొట్టన్న వీరు రమేష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బిసి లకు 50% రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో వెంటనే అమలు చేయాలి



**కేసముద్రం, ఫిబ్రవరి 5, (తరంగాలు)**

బుధవారం నాడు బి సి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో డిమాండ్ లతో కూడిన వినతి పత్రం న్ని తాహశీల్దార్ కార్యాలయం లో అందజేశారు.ఈ సందర్భంగా బి సి హక్కుల సాధన సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చొప్పరి శేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఈ దేశంలో ప్రజలందరికీ జాతి కుల వర్గ లింగ వివక్షత లేకుండా సమానత్వాన్ని సమాన అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కేంద్రంలో రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న ప్రజల జీవన ప్రమాణాలను తిరగకుండా ఎన్నటికీ అభివృద్ధి సాధ్యం కాదని,అందుకని సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి జరగాలంటే అన్ని రంగాల్లో సంపద అంతా వికేంద్రీకరణం జరగాలని,అందుకు ముఖ్యంగా ఈ దేశ జనగణనలో కుల గణన జరపాలని,ఈ పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 50 శాతం చట్టసభలో రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని,2 లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని అన్నారు. సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు అందజేయాలని,బీసీ అట్రాసిటీ చట్టాలను రూపొందించి అమలు చేయాలని కోరారు.అన్ని జిల్లాలలో బీసీ భవనాలు నిర్మించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కాసు సాయి చరణ్, మడత నారాయణ, సట్ల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కెహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 05(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరేళ్ల గ్రామంలో గుండెపోటుతో బుధవారం రోజు మరణించిన నిమ్మల చంద్రయ్య కుటుంబాన్ని గ్రామ మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి కెహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ సహకారంతో వారికి రూ.5000/- రూపాయల ఆర్థిక సహాయం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొమ్ము నరేష్,బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ సెక్రటరీ జనరల్ గడ్డం అశోక్,దొంతరబోయిన వెంకన్న, హన్మంతుల సత్తయ్య, నిమ్మల రామనర్సయ్య, నిమ్మల సత్తయ్య, నిమ్మల రామచంద్రు, నిమ్మల నర్సింహా, తునికి నాగరాజు, మారబోయిన లక్ష్మణ్,గడ్డం పోచయ్య, భాషబోయిన ఐలయ్య,కడెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా విద్యుత్ వాడకం పై అవగాహన



**ఇనుగుర్తి,ఫిబ్రవరి 5, (తరంగాలు)**

ఇనుగుర్తి మండల కేంద్రంలో బుధవారం విద్యుత్ శాఖ డి ఈ విజయ్ రైతులకు సుంకరి శివ వ్యవసాయ క్షేత్రంలో పలు సూచనలు ఇచ్చారు.విద్యుత్ వల్ల జరిగే ప్రమాదాలు మరియు వాటిని ఏ విధంగా నియంత్రించొచ్చు అనే అంశాలను వివరించడం జరిగింది.విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగించడం వలన 15% విద్యుత్తు ఆదా అవుతుందని తెలిపారు.ఆటోమేటిక్ స్టార్టర్లు వాడటం వలన ట్రాన్స్ఫార్మర్ల మీద ఒత్తిడి పెరుగుతుందని విద్యుత్ మోటారు మొదట 11 ఏ ఎం ఎస్ కరెంటు తీసుకుంటుందని తరువాత దానికి 3.5 ఏ ఎం ఎస్ కరెంటు మాత్రమే అవసరమొస్తుందని స్వయంగా చూపించడం జరిగింది. విద్యుత్ సంబంధించిన పలు సమస్యలను రైతులను అడిగి తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్ ఏడి ప్రశాంత్ ,ఏ ఈ రాజు మాట్లాడుతూ రైతులు విద్యుత్ను వినియోగించుకోవాలి కానీ దుర్వినియోగం చేయకూడదని తెలిపారు.రైతులకు ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రానికి సుమారు ఒకరోజు 300 రూపాయల విద్యుత్తును ఉచితంగా అందిస్తుందని తెలిపారు.మోటార్లకు,స్టార్టర్లకు ఎర్త్ ఏ విధంగా ఇవ్వాలని లైన్మెన్ మలిశెట్టి యశ్వంత్ ప్రయోగాత్మకంగా చూపించడం జరిగింది. ముందు చూపుగా వేసవి కాల ఓవర్ లోడ్ పట్టుకునేందుకు కేసముద్రంలో 2 లి 100 కేవీఏ విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎం అంబేద్కర్ విద్యుత్ సిబ్బంది దేవులపల్లి యాకన్న, మాలోత్ రమేష్ ,శంకర్ రైతులు సుంకరి రజిని ,గంజి యాకూబ్ రెడ్డి, దుంపల రాజాలు, ముసుకు మహేందర్, చంద్రు ,కడుదుల మల్లయ్య, మహేష్, కర్ర బుచ్చిరెడ్డి ఐలయ్య ,జనయ్య, నరేష్ పలువురు రైతులు పాల్గొన్నారు

# ప్రణాళికతో చదివి విజయం సాధించాలి






**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ఆరోగ్యంపై విద్యార్థులు శ్రద్ధ పెట్టి బయటి ఫుడ్ తీసుకోవడం మానివేయాలి**
**-జీవితంలో సులభంగా ఏది రాదు,వచ్చినా మన దగ్గర ఉండదు**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 5(తరంగాలు) ఖమ్మం :**

జీవితంలో విద్యార్థులు ప్రణాళికతో చదివి నిర్దేశించుకున్న లక్ష్యం సాధించడంలో విజయవంతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక ఎన్.ఎస్.పి.క్యాంప్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన ,మోటివేషన్ తరగతులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. వాహనాలు నడిపే సమయంలో వేగంగా నడిపితే ప్రమాదాలు జరుగుతున్నాయనే భయం చాలా మంచిదని,భయం అనేది సర్వ సాధారణ మని,ప్రతి మనిషికి భయం ఉంటుందని,సమయంతో భయాన్ని ఎలా మేనేజ్ చేయాలో నేర్చుకోవాలని అన్నారు.అలాగే పరీక్షల గురించి భయం తగ్గాలంటే ముందు నుంచే ప్రణాళికతో చదవాలని అన్నారు.మనకు జీవితంలో ఏది సులభం కాదని,శ్రమ లేకుండా వస్తే మనకు విలువ ఉండదని అన్నారు.నిర్దేశిత లక్ష్యం మేరకు క్రమ పద్ధతిలో కష్టపడాలనీ,ఈ రోజు పని రేపటికి వాయిదా వేయవద్దని,పనులు వాయిదా అలవాటు పడితే లక్ష్యాలను చేరుకోలేమని,జీవితంలో సరైన సమయంలో లక్ష్యం దిశగా పని చేయకపోతే గొప్ప భవిష్యత్తు కోల్పోతామని అన్నారు.రాబోయే నెల రోజుల పాటు జాగ్రత్తగా ఉండాలని,ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలని,బయట జంక్ ఫుడ్,చిప్స్ తిన వద్దని,మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని అన్నారు.మనం ఎంత పరీక్షకు సిద్ధమైన ఆరోగ్యంగా లేకుంటే ఆశించిన ఫలితాలు సాధించలేమని ఆరోగ్యాన్ని చూసుకోవడం కూడా కీలకమని కలెక్టర్ తెలిపారు.మన లక్ష్యాలను ఎలా సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని,లేని వాటి గురించి ఆలోచిస్తూ కూర్చుంటే వైఫల్యాలే వస్తాయని,మన వైఫల్యాలకు ఇతరులను ఎప్పుడూ దూషించవద్దని,ఎక్కడ పుట్టాం,ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని,పరీక్షలలో మనం ఎలా రాస్తామనే అంశం మాత్రమే మనపై ఆధారపడి ఉంటుందని,మన పనిని మనం జాగ్రత్తగా,సరిగ్గా చేయాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులు తమపై నమ్మకం పెట్టుకోవాలని,ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధం కావాలని, మన స్నేహితులు ఏ సబ్జెక్టులో వీక్ గా ఉన్నారో అందులో వారికి అవసరమైన శిక్షణ అందించాలని,మనతో పాటు మన స్నేహితులు కూడా బాగా పరీక్షలు రాసేలా వారిని సన్నద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులు నమ్మకంతో పరీక్షలు రాయాలని, జీవితంలో మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎన్ని ఆటంకాలు వచ్చిన సాధించాలని,గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.అంతకుముందు మోటివేషన్ స్పీకర్ నాగేశ్వర్ రావు పిల్లలకు నిర్వహించిన అవగాహన,మోటివేషన్ తరగతిని జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి కూర్చొని ఆసక్తిగా విన్నారు. విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు జీవితాంతం గుర్తుండేలా మంచి బహుమతిని అందించాలని,జీవితం అందమైనదని, ప్రణాళికా ప్రకారం ముందుకు వెళ్లి భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని, కోపం, సోమరితనం వీడి ఎప్పటి పనులు అప్పుడు చేసే విధంగా అలవాటు చేసుకోవాలని,సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని, నెల రోజులపాటు పూర్తిగా ముట్టుకోవద్దని, మనం చేయగలమనే కాన్ఫిడెన్స్ ను పెంచుకోవాలని,మనం అనుకుంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాజేంద్ర ప్రసాద్,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-వృత్తి విద్యా కోర్సులు,ఉపాధి శిక్షణకు అందిస్తున్న మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయం**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 5(తరంగాలు) ఖమ్మం :**

నైపుణ్యతతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు.బుధవారం నగరంలోని టేకులపల్లిలోని దుర్గాబాయి మహిళా,శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలు కలెక్టర్ కు పూలమొక్కలు అందించి ఘనంగా స్వాగతించారు.మహిళా ప్రాంగణం అధికారిణి వేల్పుల విజేతతో కలిసి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగి కావాల్సిన మౌలిక సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు,ఉపాధి శిక్షణ టైలరింగ్,ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ,డ్రైవింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్,తదితర కోర్సులు,టీచింగ్ రూమ్స్,డైనింగ్ హాల్ లను పరిశీలించారు.మహిళలకు స్వయం ఉపాధి సహకారానికి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బంది పనితీరుకు కితాబు ఇచ్చారు.నర్సింగ్,కంప్యూటర్ విద్య,టైలరింగ్‌లో వృత్తి శిక్షణ పొందుతున్న మహిళలు,విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...మహిళలకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ నిచ్చి వారికి స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో జిల్లా మహిళా ప్రాంగణంలో ట్రైనింగ్ ఇస్తున్నామని అన్నారు.నేటి సమాజంలో పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రతీ మహిళకు శిక్షణ అందించి జీవనోపాధి పొందే విధంగా మహిళా ప్రాంగణం ద్వారా పూర్తి భరోసా లభిస్తుందని తెలిపారు.ఆడపిల్లలు అర్థికంగా గొప్ప స్థాయికి ఎదగడం కోసం కేవలం ఉపాధి కల్పనలోనే కాకుండా వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి కూడా శిక్షణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.కేవలం శిక్షణ వరకే పరిమితం కాకుండా శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి కూడా కల్పిస్తున్నామని చెప్పారు.శిక్షణ తర్వాత సబ్సిడీ రుణాలు కూడా ఇప్పించేందుకు మహిణా ప్రాంగణం సహకరిస్తుందని అన్నారు.ఎం.పి.హెచ్.డబ్ల్యు./ఏ.ఎన్.ఎం కోర్సుల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి,రెండవ ర్యాంకులు సాధించిన మహిళా ప్రాంగణం నర్సింగ్ విద్యార్థులను కలెక్టర్ అభినందించి,మెమెంటోలను బహుకరించారు. విద్యార్థినులకు స్టడీ,ఉపాధి అవకాశాల మెటీరియన్ ను అందించారు.వరుసగా రెండోసారి కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకులను మహిళా ప్రాంగణం కైవసం చేసుకున్నందేకు కృషి చేసిన మహిళా ప్రాంగణం అధికారిని వేల్పుల విజేత ను శాలువాతో కలెక్టర్ సన్మానించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థినులు,శిక్షణ పొందుతున్న మహిళాలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం సిబ్బంది సరస్వతి,స్పందన,హిమ బిందు, మల్లిక,విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, పల్లవి, దుర్గారావు,శాంతమ్మ,కళ్యాణి తదితరులు ఉన్నారు.

# క్రీ. శే. బిచ్యా నాయక్ చిత్రపటానికి పూలమాలు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 05 (తరంగాలు)**

తెలంగాణ ఉద్యమకారులు బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బానోత్ రవికుమార్ తండ్రి గౌ,,శ్రీ బిచ్యా నాయక్ (86) అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి. రవికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్.ఈ కార్యక్రమంలో సీఐ వసంత్ కుమార్,



బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్ ,మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు వెన్నమల అజయ్ ,టీచర్ ధర్మ నాయక్ ,నాని నాయక్ ,రమణ,బాలు



నాయక్ ,పాపయ్య ,కాలు నాయక్,శంకర్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో తరంగాలు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ




**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో బి.అప్పారావు**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 5(తరంగాలు) ఖమ్మం :**

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎవరికి ఆధరక, ఎవరికి బెదరక, నిజాన్ని నిర్భయంగా రాస్తూ,ప్రజా సమస్యలను ప్రజల్లోనికి, అధికారుల దృష్టికి తీసుకువెళుతూ... ప్రజాదరణ పొందుతు ప్రతి దినము ప్రజల హృదయాల్లో దూసుకు పోతున్న తరంగాలు దినపత్రిక కేలండర్ ను ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఖమ్మం జిల్లా బ్యూరో బి.అప్పారావు ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు ఆవిష్కరించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రమేష్ బాబు మాట్లాడుతూ రాబోతున్న రోజుల్లో కూడా తరంగాలు దినపత్రిక ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు గోపి, కృష్ణారావు, ప్రభాకర్ రెడ్డి, కోటేశ్వరరావు, జీవన్ రెడ్డి,రాంబాబు, యాదగిరి, తదితర జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు**

**-మాదిగల దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్ లను అమలు జరపాలి**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 5 (తరంగాలు) ఖమ్మం :**

మూడు దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో సమన్యాయం, సామాజిక న్యాయం ఉందని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ,అనగారిన వర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలోని 59 ఉపకులాలకు దామాషా ప్రకారం సమన్యాయం, సామాజిక న్యాయంకోసం జరుగుతున్న పోరాటానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమన్నారు. ఏక్ సభ కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్,సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ,పొన్నం ప్రభాకర్,సీతక్కా సహకారంతో ఎస్సీ వర్గీకరణను చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని,జైలు పాలయ్యారని అయినప్పటికీ ఉద్యమాన్ని ముందుకు నడిపి వర్గీకరణ విజయాన్ని ముద్దాడిన మాన్యశ్రీ,పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్నకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానన్నారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగ, మాదిగ ఉపకులాలకు 9శాతం కాదు దామాషా ప్రకారం 11శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు వేల్పుల నరసింహారావు, నాయకులు ఎర్రగుట్ట రమేష్, లంకా వెంకటేశ్వర్లు, ఊదగాని రంజిత్, గుండ్లరత్నబాబు, కనకం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు అక్బర్ కు వరద రాజేశ్వర్ రావు పరామర్శ





**వర్దన్నపేట,05ఫిబ్రవరి, తరంగాలు:**

కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం వర్దన్నపేట మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు పరామర్శించారు. వర్దన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు మహ్మద్ అక్బర్ మాతృమూర్తి మహ్మద్ మహబూబీ (75) ఇటీవలే అనారోగ్యం కారణంగా మృతి చెందగా బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి,దుప్పెల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే, ఎంపీ

**-30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది**

**-మాదిగ మాదిగ ఉపకులాల కలసాకారమైంది**

**-వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదు**

**-వర్గీకరణ సాధించేవరకు ఉద్యమానికి నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగ అభినందనలు**



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 5,(తరంగాలు ):**

షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతోపాటు షెడ్యూల్ కులాలను ఏ.బీ.సీ కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ మాదిగ ఉపకులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో పాటుగా స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పాలాభిషేకం నిర్వహించారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన ప్రదీప్ చంద్ర ఈవెంట్

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త పివిపి ఆంజనీ కుమారి**







**హైదరాబాద్,05ఫిబ్రవరి,తరంగాలు:**

నేటి గేయ రంగంలో మౌనంగా ఎదిగిన మొక్క ప్రముఖ నేపద్య గాయని జ్యోత్స్న ప్రదీప్ చంద్ర ఈవెంట్ అధినేత ప్రముఖ గాయకుడు ప్రదీప్ చంద్ర సారధ్యంలో ప్రముఖ గాయకులు బి శ్రీనివాసరావు,శ్రీధర్, బసవరాజు,ప్రముఖ గాయని, గాయకులు తమదైన శైలిలో పాటలను ఎంచుకొని సభను ఉత్సాహంగా ఉల్లాసంగా కొనసాగించారు.ముఖ్య అతిథులుగా ఓంకార్,మల్లెల బాబ్జి,దైవాజ్ఞ శర్మ పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంజనీ కుమారి మాట్లాడుతూ ప్రదీప్ చంద్ర మంచి గాయని,గాయకులను ఎంచుకొని కొత్తవారితో పాటు పాత వారికి కూడా తమ సంస్థ నుండి అవకాశాలు కల్పిస్తున్న గొప్ప మనసున్న వ్యక్తి అని, సంగీత ప్రపంచానికి చంద్రుడు లాంటి వారు ప్రదీప్ చంద్ర అని,ఏక్ గాయని పేరుతో ఈవెంట్ పెట్టి జోత్స్నకు గాత్రాన్ని గేయ ప్రపంచం ముందు ఉంచిన మహానుభావుడు ప్రదీప్ చంద్ర కొనియాడారు. ఆరోగ్యం సహకరించక పోయినా,కొంత సమయం పిల్లలతో గడపడానికి విదేశాలు వెళ్లినా,సంగీత రంగం పై ఉన్న మక్కువతో వెనుతిరిగి వచ్చి పట్టు వదలని విక్రమార్కుడిలా ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్నారని తెలిపారు.అలాగే జోత్స్న తనదైన శైలిలో పాటలను ఎంపిక చేసుకొని తనకు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని నేటి సంగీత ప్రపంచానికి సవాలు విసిరారని అన్నారు.నిజంగానే మౌనంగా ఎదగమని మొక్క నాకు చెప్పినది అని ఒక కవి అన్నారు,అలా సంగీత ప్రపంచంలో మౌనంగా ఎదిగిన గాయని,తన గాత్రంతో ఈ కార్యక్రమాన్ని ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగించారని అన్నారు.సంగీత రంగంలో జోత్స్న లాంటి గాయని గాయకులు లభించడం చాలా అరుదని,ఏ పాటైనా ఎవరితోనైనా పాడగల సామర్థ్యం గల వ్యక్తి ఒక పక్క కుటుంబం,మరో పక్క సంగీత ప్రపంచం,రెండిటిని సమపాళ్లల్లో కొనసాగిస్తున్న కూల్ కూల్ కూల్ యవ గాయని, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ సంగీత ప్రపంచానికి సవాలు విసురుతున్న జోత్స్న మునుముందు సినీ ప్రపంచంలో కూడా అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు.మరి ఈ అవకాశం ఇచ్చిన ప్రదీప్ చంద్రకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.తనకున్న టైంలో సమాజ సేవలో విద్యార్థులకు దగ్గరగా ఉంటూ రెండు తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న కస్తూరిబా మరియు జ్యోతిభా, సోషల్ వెల్ఫేర్,ట్రైబల్ వెల్ఫేర్ మోడల్స్ విద్యాలయాల్లో మోటివేషన్ క్లాసెస్ తీసుకుంటూ వారికి కావలసిన స్టడీ మెటీరియల్ ఎగ్జామినేషన్ మెటీరియల్ ఇస్తూ,ఆట విడుపుగా ఇలాంటి కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.ఏక్ గాయని జోత్స్న సంగీత రంగంలో వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఆదర్శ మహిళగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ రోజుల్లో ప్రదీప్ చంద్రలాంటి వారు ఈ సంగీత ప్రపంచంలో కొనసాగటం చాలా అరుదని అన్నారు.వీరి ఇరువరి సారథ్యంలో మునుముందు మంచి కార్యక్రమాలు చేస్తూ కొత్తవారికి అవకాశం కల్పించి సంగీత ప్రపంచంలో ఆరోగ్యకరమైన వాతావరణానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అవకాశం కల్పించిన ప్రదీప్ చంద్ర,ఏక్ గాయని జ్యోత్స్న లకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం త్యాగరాజ గానసభలో కళా సుబ్బారావు వేదికలో అంగరంగ వైభవంగా సాగింది.

## లంబాడి హక్కుల పోరాట సంఘం డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి గా రవి నాయక్

-కండువా కప్పి నియామక పత్రం అందజేసిన ..ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 05 (తరంగాలు)**

లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పీఎస్) గుగులోతు భీమా నాయక్ చేస్తున్న విరోచితమైన పోరాటాలకు ఆకర్షితుడై జిల్లా ప్రధాన సలహాదారుడు విష్ణు నాయక్, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్ సమక్షంలో రవినాయక్ సంఘంలో సభ్యత్వం తీసుకోవడం జరిగింది.లంబాడీ హక్కుల పోరాట సంఘం చేసే ప్రతి పోరాటంలో ముందుకు నడుస్తానని,నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి లంబాడి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తానని, భవిష్యత్తులో జరిగే ప్రతి పోరాటంలో ముందుంటానని రవి నాయక్ తెలియజేశారు త్వరలో భారీ బహిరంగ సభ సైతం నిర్వహిస్తానని తెలిపారు....

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎడలి వెంకన్న, ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు సోమోజీ నాయక్ పాల్గొన్నారు

## బిచ్చ నాయక్ చిత్రపటానికి నివాళులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 05 (తరంగాలు)**

తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోతు రవికుమార్ తండ్రి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకొని బానోతు రవికుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా తరంగాలు విలేకరులు. తరంగాలు మహబూబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి అంబాల కుమార్, జిల్లా ప్రతినిధి తక్కలపల్లి శ్రీనివాస్, ఎకనామిక్స్ లెక్చలేర్ బొడ్డుపల్లి శ్రీనివాస్,న్యాయవాది వడ్లకొండ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను ఆదుకునే ఏకైక పార్టీ బిఆర్ఎస్

**– మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**





**పర్వతగిరి, (ఫిబ్రవరి 5)తరంగాలు:**

మండలంలోని ఏనుగల్లు శివారు నరగోడ్ల తండకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండి, చనిపోయిన లక్ష్మణ్ కుటుంబానికి మాజీ మంత్రివర్యులు దయాకర్ రావు 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు చూపుతో పార్టీ కార్యకర్తలు ఇబ్బంది పడకూడదని దేశంలోనే మొట్టమొదటి సారిగా వారి కుటుంబాలను ఆదుకోవాలని, వారికి ఇన్సూరెన్స్ కల్పించి, అండగా ఉన్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్ , ఏఎంసీ మాజీ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచులు, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్,ఈర్య నాయక్, సీనియర్ నాయకులు, రంగు కుమార్ గౌడ్, భిక్షా నాయక్, చిరుత విజయ్, బాబు, వెంకన్న, రవి నాయక్ సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**మరణించిన మృతుల కుటుంబాలకు పరామర్శ**

మండల కేంద్రంలో ఇటీవల మరణించిన ధర్మిని నారాయణ, చీదురు క్రిష్టయ్య, పుల్లూరి ఎల్లమ్మ, నీరటి రాములు కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతపట్ల సోమేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్ గొనె సంపత్, బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## నాడు జిల్లా కలెక్టర్ ఉద్యోగ సంఘాలకు సపోర్ట్ చేస్తే నేడు సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కి వెన్నుపోటు

-నేడు సమీకృత జిల్లా ఉద్యోగుల్లో మొత్తం ఆ ఉద్యోగ సంఘం డైరీ ఆవిష్కరణ చర్చే.....

-ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన రాష్ట్ర ఉద్యోగుల సంఘ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో నాడు జిల్లా కలెక్టర్,ఉద్యోగ సంఘాలకు సపోర్ట్ చేస్తే నేడు సాక్షాత్ జిల్లా కలెక్టర్ కే వెన్నుపోటు పొడిచే మాటలు మీడియా ముఖంగా బాహాటంగానే తీవ్రంగా విమర్శించిన ఉద్యోగ సంఘా రాష్ట్ర,జిల్లా ఉద్యోగ నాయకులు....

-గత కొన్ని రోజుల క్రితం ఉద్యోగ సంఘాలను వెనుకేసుకొని మరి సపోర్ట్ చేసిన జిల్లా పరిపాలనాధికారికే వెన్నుపోటా....


-గత కొన్ని నెలలుగా జిల్లా సమీకృత కార్యాలయ ఉద్యోగులపై జర్నలిస్టులు రాస్తున్న కథనాలకు కంటిమీద కునుకు లేకుండా ఉన్న అవినీతి అధికారులను చూసి చూడనట్టు వదిలేసి ధర్నాలకు సైతం అవకాశం ఇచ్చిన ఆ జిల్లా పరిపాలనాధికారికే వెన్నుపోటు పొడుస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు....

-ఈనాడు జిల్లా కలెక్టర్ ను దూషించే వారు నాడు - నేడు ఈ జిల్లా,రాష్ట్ర అవినీతి అధికారులే.....

-నిజం నిప్పులాంటిదని ఎనకట ఒక సామెత ఉండేదంటా కానీ అది సాక్షాత్తు జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో ఉన్న వివిధ శాఖల ఉద్యోగులతో ఆ జర్నలిస్టులపై ధర్నా చేసిన కేవలం10 రోజుల లోపే పాపం పండి అవినీతి శాఖ అధికారులకు చిక్కడం సిగ్గుచేటు....

-ఉద్యోగుల సంఘ కార్యాలయానికి ప్రభుత్వ భూమి ఇవ్వలేదని అక్కస్సుతో సాక్షాత్తు జిల్లా కలెక్టర్ పై ఇన్ని మాటలా....

-నాటి పర్మిషన్ తో మంచోడు - నేటి ఎలక్షన్ కోడ్ తో చెడ్డోడు,నేడు పర్మిషన్ ఇవ్వలేదన్న కోపంతో జిల్లా కలెక్టర్ పై ఇన్ని మాటలా....






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 05 (తరంగాలు)**

మహబూబాబాద్ జిల్లాలోని సమీకృత జిల్లా సముదాయ కార్యాలయానికి కూత వేట దూరంలో గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆ ఉద్యోగ సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం వివిధ జిల్లాల ఉద్యోగ సంఘాల ఉద్యోగులతో నిర్వహించారు.సంక్షేమం అభివృద్ధిలో ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులు వారధులుగా ఉంటూ పనిచేయడమే కాకుండా ఉద్యోగుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నామని ఉద్యోగ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆ సంఘ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బిల్లులను యుద్ధ ప్రతి పదికన క్లియర్ చేయాలని,సి.పి.ఎస్ రద్దు,పి.ఆర్.సి,జీ.ఓ.317, హెల్త్ కార్డు జారీ ప్రక్రియను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం మార్చి వరకు గడువు కోరిందని అప్పటివరకు వేచి చేసి అనంతరం ఉద్యోగులు ఐక్యంగా ప్రభుత్వంపై కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపి,ఉద్యమాల రూపకల్పన ఉద్యోగులకు ఆ సంఘం అవినీతి ఉద్యోగులకు సంబంధించిన సేవలు చేసే విషయంలో వారి పాత్ర ఎనలేనిదన్నారు.అనంతరం ఆ సంఘం యొక్క డైరీని ఆవిష్కరించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆ సంఘ నాయకులకు గతంలో ఉద్యోగ సంఘాలకు వెనక నుండి బ్యాక్ బోన్ గా సాక్షాత్తు ఆ జిల్లా కలెక్టరే ఏ జర్నలిస్టు ఎటువంటి వార్తలు రాసిన మీకు నేనున్నానంటూ సపోర్ట్ చేసిన ఆ జిల్లా కలెక్టర్ పై నేడు ఇన్ని ఆరోపణలు చేసిన ఆ ఉద్యోగ సంఘంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే అంటున్న సీనియర్ జర్నలిస్టులు,వివిధ రాజకీయ సంఘాల నాయకులు,ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు. ఎందుకంటే ఆ సంఘ నాయకులు మాట్లాడిన వీడియో మీరే గనుక స్వయంగా పరిశీలించి చూస్తే ఆ ఉద్యోగ సంఘ నాయకులు ఒక జిల్లా కలెక్టర్ పై ఎంత నిబద్ధత కలిగి ఉన్నారో మీకే అర్థమవుతుంది.

## కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకులం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 05 (తరంగాలు)**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రైతు కార్మిక ప్రజా వ్యతిరేకమైనది కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టే విధంగా కార్పొరేట్ శక్తులకు అనుకూల మైనటువంటి బడ్జెట్ గా ఉందని బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జాతీయ పిలుపులో భాగంగా మహబూబాబాద్ పట్టణం లోని తహసిల్దార్ కార్యాలయం ముందు రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లు పత్రాలను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జిల్లా కన్వీనర్ కామ్రేడ్ గుజ్జు దేవేందర్ అధ్యక్షత వహించగా వక్తలుగా ఏఐపీకేయు రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ చిన్న చంద్రన్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేక వీరన్న ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సనప పోమ్మయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగయ్య బి.కె.యు జిల్లా కార్యదర్శి చింత కుంట్ల వెంకన్న టి యు సి ఐ జిల్లా కార్యదర్శి






బిల్లా కంటి సూర్యం ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఎస్కే మదర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లుల లో కార్పొరేట్ శక్తులకు దోచిపెడు తూ రైతు కార్మిక ప్రజావ్యతిరేక బిల్లు గా తీసుకు వచ్చిందని వారు మండిపడ్డారు రక్షణ రంగానికి 681210 కోట్లు అధిక నిధులు కేటాయించిందని వ్యవసాయ రంగాన్ని 1,71 437 కోట్లు చిన్నచూపు చూస్తూ అతి తక్కువ కోట్లు మాత్రమే కేటాయించిందని అదేవిధంగా వైద్య రంగానికి 98311కోట్లు కేటాయిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలే సిందని విద్యారంగానికి 1,28,650 కోట్లు కేటాయించి పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నట్లుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ బిల్లులను పునర్ సమీక్షిస్తూ వ్యవసాయ రంగానికి విద్యారంగానికి వైద్య రంగానికి తగిన విధంగా ప్రజా అనుకూలమైన బిల్లును తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు ఎస్.కె తాజ్ పాషా ముంజంపల్లి వీరన్న గునిగంటి రాజన్న మైనం యాకయ్య సమ్మెట రాజమౌళి ఉమాగాని సత్యం భాస్కర్ రెడ్డి ఎస్కే బాబు దుడ్డేల రామ్మూర్తి చింత వెంకన్న తోకల వెంకన్న ఎండి జబ్బర్ నూకల మురళి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క నేతృత్వంలో గిరిజన ఎమ్మెల్యేల సమావేశం





**-గిరిజన, ఆదివాసీల సంక్షేమం పై సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్....**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 05 (తరంగాలు)**

దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమాన్ని బలోపేతం చేసేందుకు గిరిజన సంక్షేమం మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది గత పది సంవత్సరాల్లో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమంపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది.గత ప్రభుత్వం పోడు సమస్యలను పట్టించుకోలేదు, ఐటీడీఏ వ్యవస్థలను బలహీనపరిచింది ఇందిరా జలప్రభ వంటి పథకాలకు నీళ్లు కేటాయించకుండా నిర్వీర్యం చేసింది గత ప్రభుత్వం గిరిజన ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సీఎం కూడా సానుకూలంగా స్పందించారు ఎస్ టి ఎమ్మెల్యేల సమావేశంలో చర్చించిన అంశాలను గౌరవ ముఖ్యమంత్రికి నివేదిక సమర్పిస్తాం రేపు ముఖ్యమంత్రి తో ఎస్టి ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా సమావేశం అవుతాం సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవల కోసం రూ. 2 కోట్లు కేటాయిస్తున్నాం ప్రతి గిరిజన పాఠశాలలో, తండాల్లో సేవాలాల్ జయంతి ఉత్సవలను ఫిబ్రవరి 15 న తేదిన ఘనంగా నిర్వహించుకుందాం ఇకనైనా గిరిజనుల అభివృద్ధి పాటు పడుతున్న ప్రజా ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం అని ఈ సందర్భంగా నిను గర్వంగా చెప్పుకుంటున్న...ఈ కార్యక్రమంలో హాజరైన



ఎంపీ బలరాం నాయక్, విప్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యేలు రామ్ దాస్ నాయక్, వేడ్మా బొజ్జు, జారే ఆదినారాయణ, అనిల్ జాదవ్, పాయం వెంకటేశ్వర్లు, తెల్లాం వెంకట్ రావు,కోరం కనకయ్య,కోవా లక్ష్మి ,ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# తరంగాలు దినపత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరించిన డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 5,(తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో తరంగాలు దినపత్రిక క్యాలెండర్ ని మహబూబాబాద్ జిల్లా అధికారి డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఆర్ ఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తున్న తరంగాలు దినపత్రిక యాజమాన్యాన్ని , విలేకర్లని అభినందించారు . నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైందని అన్నారు . తరంగాలు దిన పత్రిక బృందానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో, మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి అంబాల కుమార్, కేసముద్రం మండల తరంగాలు ప్రతినిధి మిట్టగడుపుల మహేందర్, జిల్లా రిపోర్టర్ తక్కలపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు .



-కేసముద్రం తరంగాల ప్రతినిధి మిట్టగడుపుల మహేందర్



-తరంగాలు దినపత్రిక మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి అంబాల కుమార్

# మహబూబాబాద్ మెడికల్ కాలేజీ భవన నిర్మాణాన్ని పనుల పరిశీలన





-మెడికల్ కాలేజ్ భవన నిర్మాణాన్ని పర్శిలించిన.....
-మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 05 (తరంగాలు)**
బుధవారం మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఉన్న మెడికల్ కాలేజ్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన నిర్మాణం జరుగుతున్న బ్లాకులను పరిశీలించారు, షెడ్యూల్



ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా భవన నిర్మాణ పనులను నాణ్యంగా వేగంగా పూర్తి చేయాలని, సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు, ప్రస్తుతం నిర్వహించబడుచున్న కాలేజీ వసతి గృహంలో వైద్య విద్యార్థులకు త్రాగునీరు సరఫరా, విద్యుత్ సదుపాయం, తదితర సౌకర్యాలు కల్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ కు సూచించారు,సాధ్యమైనంత త్వరగా భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా కోరారు,ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, సంబంధిత ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిప్పు ఫండు పథకాన్ని నేత కార్మికులతో పాటు అనుబంధ కార్మికులకు కూడా వర్తింపచేయాలి

-చేనేత కార్మిక సంఘం డిమాండ్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 05(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బుధవారం రోజు జియో ట్యాగింగ్ ఉన్న చేనేత కార్మికులకు త్రిఫ్ట ఫండు పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని ఈ పథకంతో మగ్గం నేసే నేత కార్మికునికి ఈ పథకం వర్తిస్తుందని గతంలో నేత కార్మికులతో పాటు అనుబంధ కార్మికులకు కూడా వర్తింప చేసినారని ఇట్టి విషయమై బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సూపర్ ఇంటెండెంట్ శ్రీనివాస రెడ్డికి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెమొరాండం ఇవ్వడం జరిగింది. అనుబంధ కార్మికులు, రంగులు అద్దె కార్మికులు,నూలువడికే కార్మికులకు కూడా త్రిఫ్ట ఫండు పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తూరి బిక్షపతి, జల్ది రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ నేత, కార్మికులు ఎలగందుల ప్రభాకర్, పొట్ట బత్తిని లక్ష్మణ్, మార్గం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూరులో కల్లు గీతకార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 05(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో బుధవారం రోజు కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు గౌడ్ ఇంటిలో వారి జన్మదిన సందర్భంగా మోటకొండూరు గౌడ సంఘం అధ్యక్షులు గాజుల బాలరాజు గౌడ్,ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగం గౌడ్, సంఘం ఉపాధ్యక్షులు లోడే ఉప్పలయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి వంగాల స్వామి గౌడ్, సభ్యులు తండరాములు గౌడ్, దూడల కొమురయ్య గౌడ్, బొలెపల్లి సత్తయ్య గౌడ్,బొలగాని రాములు గౌడ్, బొలగాని జహంగీర్ గౌడ్, సీసా ఇస్తారి గౌడ్, వంగాల చంద్రమౌళి గౌడ్, దూడల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పూలమాలవేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## తరంగాలు దినపత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించిన

-మట్టెవాడ సిఐ గోపి..



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 5,తరంగాలు :**
తరంగాలు దినపత్రిక యాజమాన్యం ఆధ్వర్యంలో రూపొందించిన తరంగాలు దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మట్టేవాడ సిఐ గోపి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సమస్యలను పాలకులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు, ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అర్హులందరికీ చేరవేసేందుకు పత్రికలు వారధిగా పనిచేయాలని అన్నారు. పత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తరంగాలు దినపత్రిక క్రైమ్ రిపోర్టర్ ఎండి నాయబ్ రసూల్ సమీర్, తదితరులు ఉన్నారు.

## సూర్యా పత్రిక స్టాఫ్ రిపోర్టర్నిమ్మల కోటయ్య మృతి





**తరంగాలు ఆర్సీ/ నల్గొండ.ఫిబ్రవరి 5.2025.**
సూర్యా పత్రిక స్టాఫ్ రిపోర్టర్ అనారోగ్య కారణంగా మరణించారు.నల్లగొండ జిల్లా ఆలగడప గ్రామానికి చెందిన రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారుడు, ఎరుకల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, సూర్య పత్రిక స్టాఫ్ రిపోర్టర్ నల్లగొండ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా ఉండి ఎరుకల ప్రజలకు అనేక సేవలు అందించిన ఎరుకలలో ఉన్నామని ప్రభుత్వానికి రాజకీయ నాయకులకు జిల్లాలో రాష్ట్రంలో అనేక సేవలు అందించిన నిమ్మల కోటయ్య మంగళవారం ఐకాన్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు . తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నరసింహ, తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెలుగు శంకర్, తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షుడు, యువజన సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి సిరి ప్రగడ శ్రీనివాస శర్మ మృతుని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.సత్యనిష్ట ఎడిటర్ ఎండి సయ్యద్,టీవీ 999 యూట్యూబ్ ఛానల్ డిఎస్ యాదవ్,ఆంధ్రప్రభ నల్గొండ జిల్లా రిపోర్టర్ ఉయ్యాల లింగయ్య, తదితరులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వైద్యం వికటించి బాలుడు మృతి

-తొర్రూరు బాలాజీ నర్సింగ్ హోమ్ (సరస్వతి హాస్పిటల్) లో ఇంజక్షన్ వికటించి 9వ తరగతి బాలుడు మృతి

-పెద్దలకిచ్చే ఎక్కువ డోస్ ఇంజక్షన్ ఇవ్వడంతో మృతి

-బాలుని కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు,స్థానికుల ఆందోళన



**తొర్రూర్,ఫిబ్రవరి 05, తరంగాలు:** ఇంజక్షన్ వికటించి 9వ తరగతి విద్యార్థి మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని బాలాజీ నర్సింగ్ హోమ్ (సరస్వతి హాస్పిటల్)లో బుధవారం మధ్యాహ్నం జరిగింది. తొర్రూరు మండలం కంటాయపాలెం దాశరోజు నాగరాణి వేణుగోపాల్ కుమారుడు దాసరోజు సిద్ధార్థ అదే గ్రామంలో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు.గత రెండు, మూడు రోజుల నుండి మామూలు జలుబు జ్వరంతో బాధపడుతున్న సిద్ధార్థ ని చికిత్స నిమిత్తం తల్లి నాగరాణి మరియు బంధువులు తొర్రూరు పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్ (సరస్వతి దావకాన)కు తీసుకొని వచ్చారు. డాక్టర్ పరిశీలించి రక్త మూత్ర పరీక్షలు చేయించి ఇంజక్షన్ తెప్పించి ఇవ్వడంతో బాలుడు క్షణాలలో మృతి చెందాడు. అప్పటిదాకా బాలుడు మాట్లాడుతూ ఉన్నాడు కానీ పెద్దలకు ఇచ్చే ఎక్కువ డోస్ ఇంజక్షన్ ఇవ్వడంతో బాలుడు శ్వాస ఆడక కళ్ళముందే మృతి చెందడం తట్టుకోలేని బంధువుల అర్ధనాదాలు పలువురిని ఎంతో బాధించాయి. కుటుంబ సభ్యులు బంధువులు స్థానికులు బాలుని కుటుంబాన్ని ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసు సిఐ గణేష్ మరియు ఎస్ఐ ఉపేందర్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులో ఉంచుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సింది.

# ప్రజల గొంతుక తరంగాలు దినపత్రిక

-తరంగాలు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 5,తరంగాలు :** ప్రతి అక్షరం సామాన్యుడి అస్త్రం అన్న నినాదంతో తరంగాలు జాతీయ దినపత్రిక ప్రజల గొంతుకను వినిపిస్తుందని వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్ అన్నారు. వరంగల్ ఏసీపీ కార్యాలయంలో తరంగాలు దినపత్రిక క్రైమ్ రిపోర్టర్ ఎండి నాయబ్ రసూల్ సమీర్ ఆధ్వర్యంలో తరంగాలు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ తరంగాలు దినపత్రిక అనతి కాలంలోనే నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ పాఠకుల మన్ననలు పొందుతుందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్యల వారధిగా ఉండాలని సూచించారు. తరంగాలు దినపత్రిక భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ తరంగాలు దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శభాష్ కానిస్టేబుల్ అలీ



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 5,తరంగాలు :** ఇతర రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాల సమాచారం అందజేస్తూ నిందితులను ప ట్టుకోవడానికి సహకరిస్తున్న క్రైమ్ వింగ్ కానిస్టేబు ల్ మీర్ మహ్మద్ అలీకి తిరువనంతపురం ,కొచ్చి, వికారాబాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రశంస పత్రాలు పంపించారు. వీటిని కమిషనరేట్లో సీపీ అంబర్ కిశోర్ ఝా బుధవారం అలీకి అందిజేశారు . నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్లో క్రైమ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మీర్ మహ్మద్ అలీ జాతీయ స్థాయి క్రైమ్ విభాగానికి అనుబంధంగా ఉన్న వాట్సాప్ గ్రూప్లో సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఈ గ్రూప్లో ఉన్న అంతర్ రాష్ట్ర పోలీసులతో సంబం ధాలు కొనసాగిస్తూ నేరం ఎక్కడా జరిగిన వెంటనే స్పందిస్తూ నేర పరిశోధనకు అవసరమైన సలహాలు అందించేవారు. ఇందులో భాగంగా ఇటీవల కొచ్చి ప్రాంతంలో దృష్టి మరల్చి బంగారం షాపుల్లో చోరీలకు మహారాష్ట్రకు మహిళా ముఠా గా గుర్తించి కొచ్చి పోలీసులకు అలీ సమాచారం ఇవ్వగా, తిరువనంతపురం, వికారాబాద్ జరిగిన దొంగతనాల్లో నిందితులను గుర్తించి సంబంధించిన పోలీస్ అధికారులకు అలీ సమాచారం ఇవ్వడంతో పోలీసులు నిందితులను పట్టుకొని పెద్ద మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.అలీ సమాచారం ఆధారంగా పోలీసులు నిందితులను పట్టుకుని రిమాండ్కు తరలించారు.దీనితో తిరువనంతపురం పోలీస్ కమిషనర్ కిరణ్ నారాయణ్, కొచ్చి పోలీస్ కమిషనర్ సుదర్శన్ తోపాటు వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి వరంగల్ క్రైమ్ వింగ్ కానిస్టేబుల్ అలీని అభినందిస్తూ ప్రశంస పత్రాలు పంపించారు. కాగా, అలీని మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి వరంగల్

# కేజీవిబి నెల్లికుదురు వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ





-కేజీవిబి నెల్లికుదురు వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన......, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 05 (తరంగాలు)** బుధవారం నెల్లికుదురు మండలంలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయం (కేజీవిబీ)వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఆయన వసతి గృహంలోని కిచెన్ షెడ్డు, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్, స్టోర్ రూమ్, పరిసరాలను పరిశీలించారు,ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన, ఆహారాన్ని అందించాలని సూచించారు, స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తూ ఉండాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, విద్యార్థుల యొక్క మానసిక, ఆరోగ్యం స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు, మానసిక వికాస తరగతులను నిర్వహించాలని తెలిపారు,వసతి గృహంలోని పరిసరాలలో ప్రతినిత్యం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ వంటలు సిద్ధం చేయాలన్నారు,మండల ప్రత్యేక అధికారులు వారి సాధారణ పర్యటనలో భాగంగా అన్ని వసతి గృహాలను సందర్శించాలని సూచించారు, విద్యతోపాటు క్రీడలు, మానసిక వికాసంపై మంచి ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కేజీబీవీ ప్రిన్సిపల్ ఇల్లందుల సుమలత, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి





-వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా

-వంచనగిరి ప్రభుత్వ మోడల్ స్కూల్ ఆకస్మికంగా తనిఖీ





**వరంగల్ ప్రతినిధి : 5 ఫిబ్రవరి, తరంగాలు:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యతతో రుచికరంగా లేదని,ఉడకని గ్రుడ్లు అందిస్తున్నారని , 300 విద్యార్థులుండగా భోజనం బాగలేనందున సుమారు 70 మంది విద్యార్థులు ఇంటి నుండి భోజనం తీసుకొస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు.ఈ సందర్భంగా డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు.బియ్యంలో పురుగులను గుర్తించి ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ , వారం రోజుల్లో లోపాలను సరిచేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడంతో పాటు కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు.

# కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ఇలా త్రిపాటి

**నల్గొండ ఆర్సి,ఫిబ్రవరి 5,తరంగాలు** కేంద్రీయ విద్యాలయం నల్గొండ విద్యాలయ మెనేజ్మెంట్ కమిటీ ( విఎంసి ) కార్యక్రమం లో జిల్లా కలెక్టరు ఇలా త్రిపాటి ముఖ్యఅతిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, విఎంసి మెంబెర్స్ , టీచర్లు, స్టూడెంట్స్ కలెక్టర్ కు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ తో విద్యాలయం నందు అకాడమిక్స్ లో విజయాలు, జరగవలసిన కార్యక్రమాలు మరియు ఎదుర్కొంటున్న ఛాలెంజస్ లను కలెక్టర్కు వివరించారు.పీఎం శ్రీ ఆక్టివిటీస్ లో భాగంగా ఇంతవరకు జరిగిన కార్యక్రమాలను వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం నల్గొండ లో జరుగుతున్న కార్యక్రమాలను , వాటిలో సాధిస్తున్న విజయాలకు ప్రిన్సిపాల్, టీచర్స్, పేరెంట్స్, స్టూడెంట్స్ కి అభినందనలు తెలిపారు.విద్యార్థులు విద్యారంగంలో పైకి రావడానికి టీచర్లు తో పాటు పేరెంట్స్ కూడా బాధ్యత వహించాలని చెప్పారు.అనంతరం 53వ కేవీఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్ ఖో ఖో లో మెడల్స్ సాధించిన 5 గురు విద్యార్థినులకు హైదరాబాద్ రీజినల్ ఆఫీసు నుంచి వచ్చిన క్యాష్ అమౌంట్ ను విద్యార్థినులకు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో విఎంసి మెంబెర్స్ శంకరయ్య, అనురాధ, నర్సిరెడ్డి టీచర్లు రవి కుమార్, సందీప్, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.







## బిజినెస్

# పసిడి డిమాండ్‌కు ధరల దెబ్బ

-ఈ ఏడాది అమ్మకాలు తగ్గొచ్చు
-డబ్ల్యుజిసి అంచనా



ముంబయి
: ఈ ఏడాది బంగారానికి డిమాండ్ తగ్గొచ్చని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజీసీ) అంచనా వేసింది. ఇందుకు అధిక బంగారం ధరలే కారణమని డబ్ల్యుజిసి ఇండియా ప్రతినిధి సచిన్ జైన్ పేర్కొన్నారు. గతేడాది బంగారం వినియోగం తొమ్మిదేండ్ల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. ఈ ఏడాది 700-800 మెట్రిక్ టన్నుల పసిడికి డిమాండ్ ఉండొచ్చన్నారు. గతేడాది ఇది 802.8 టన్నులుగా చోటు చేసుకుంది. 2015 తర్వాత ఇదే అత్యధిక అమ్మకాలన్నారు. రికార్డ్ స్థాయిలో పెరుగుతున్న బంగారం ధరలు మొదట ఆభరణాల వినియోగదారులను ప్రభావితం చేస్తాయన్నారు. వరుసగా పెరుగుతున్న ధరలు డిమాండ్‌ను దెబ్బతీయనున్నాయన్నారు. దేశీయంగా బుధవారం బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి ధర రూ.84,399కి చేరింది. 2024లోని ధరతో పోల్చితే 21 శాతం పెరిగింది. అమెరికా టారిఫ్ యుద్ధ భయాలతో 2025లో ఇప్పటివరకు 10 శాతం ఎగిశాయి. ఆభరణాలను కొనుగోలు చేసే కుటుంబాలకు ఒక నిర్ణీత బడ్జెట్ ఉంటుందని, బంగారం ధరల పెరుగుదలతో సమానంగా వారి బడ్జెట్ పెరగదని సచిన్ జైన్ తెలిపారు. దేశంలోని మొత్తం బంగారం డిమాండ్‌లో ఆభరణాల వాటా దాదాపు 70 శాతంగా కాగా.. మిగితా 30 శాతం పెట్టుబడి డిమాండ్‌గా ఉంది.

## మార్కెట్‌లో ఆ రెండు ఈవీ స్కూటర్ల మధ్యే ప్రధాన పోటీ..

మైలేజ్ విషయమే అసలు సీక్రెట్



ఓలా ఎలక్ట్రిక్‌కు సంబంధించిన మూడో తరం ఎలక్ట్రిక్ స్కూటర్లను ఇటీవల లాంచ్ చేశారు. వీటిలో నాలుగు మోడళ్లు ఉన్నాయి. ఎస్1 ఎక్స్, ఎస్1 ఎక్స్ ప్లస్, ఎస్ 1 ప్రో, ఎస్ 1 ప్రో ప్లస్. అయితే ఈ స్కూటర్లు టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీకు గట్టి పోటినిస్తాయి. టాప్ టైర్ ఎస్1 ప్రో ప్లస్ 4680 భారత్ సెల్స్‌తో 5.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ 320 కి.మీ పరిధిని క్లెయిమ్ వాస్తవ ప్రపంచ పరిధి మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ స్కూటర్ 17.4 బీహెచ్‌పీతో మంచి శక్తిని అందిస్తుంది. ఈ స్కూటర్ 2.1 సెకన్లలో 0 నుండి 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. అలాగే ఈ స్కూటర్ 141 కిలోమీటర్ల గరిష్ట వేగంతో దూసుకుపోతుంది ఐక్యూబ్ ఎస్‌టీకు సంబంధించిన టాప్ మోడల్ 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ 5.9 బీహెచ్‌పీ, 33 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ స్కూటర్ 4.2 సెకన్లలో 0 నుంచి 40 కిలోమీటర్ల వేగాన్ని చేరుకుంటుంది. అలాగే ఈ స్కూటర్ గరిష్టంగా 82 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. టీవీఎస్ ఐక్యూబ్ ఎస్‌టీ వాస్తవ ప్రపంచ శ్రేణి 110 కిలో మీటర్లను పేర్కొంటున్నారు. అలాగే ఈ స్కూటర్ 0 నుంచి 80 శాతం వరకు ఛార్జింగ్ చేయడానికి దాదాపు 4 గంటల 18 నిమిషాలు పడుతుంది. ఓలా ఎస్1 ప్రో ప్లస్‌లో డ్యూయల్ ఏబీఎస్, ముందు, వెనుక టైర్స్‌పై ట్విన్ డిస్క్ బ్రేక్‌లు, మెరుగైన స్టాపింగ్ పవర్ కోసం బ్రేక్-బై-వైర్ టెక్నాలజీ వంటీ సెగ్మెంట్ ఫస్ట్ ఫీచర్లు ఉన్నాయి. రైడర్లు హైపర్, స్పోర్ట్స్, నార్మల్, ఎకో నాలుగు రైడింగ్ మోడ్‌ల నుంచి ఎంచుకోవచ్చు. ఓలా ఎలక్ట్రిక్ ఇంకా అన్ని వివరాలను వెల్లడించనప్పటికీ, ఈ అద్భుతమైన లక్షణాలు ఎస్1 ప్రో పల్స్‌ను పనితీరు-ఆధారిత ఎంపికగా ఉంచుతాయి.

# ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఏది బెస్ట్..?




నిర్ణీత పరిమితికి మించిన ఆదాయం సంపాదించే దేశంలోని పౌరులందరూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. అయితే వారికి ఖర్చులు, పెట్టుబడులకు సంబంధించి కొన్ని మినహాయింపులు లభిస్తాయి. ప్రస్తుతం పాత, కొత్త విధానాల్లో ఆదాయపు పన్ను చెల్లింపులు చేయవచ్చు ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు లభిస్తుందో లెక్కించుకుని నిర్ణయం తీసుకోవాలి. కొత్త విధానంలో ఏడాదికి రూ.12.75 లక్షల వరకు సంపాదించేవారు (రూ.75 వేల ప్రామాణిక తగ్గింపుతో సహా) 2025-26 ఆర్థిక సంవత్సరంలో సున్నా పన్ను చెల్లిస్తారు. అయితే ఈ విధానంలో రూ.75 వేల ప్రామాణిక మినహాయింపు ఉన్నప్పటికీ పెట్టుబడులకు తగ్గింపులు లేవు. ఒక వేళ ఆర్థిక సంవత్సరంలో రూ.12.75 లక్షల ఆదాయం దాటితే మొత్తం ఆదాయంపై పన్ను వర్తిస్తుంది. ఎటువంటి తగ్గింపులు ఉండవు. ఎటుకంటే ఈ విధానంలో హెచ్‌ఆర్‌ఏ, ఈఎల్ఎస్ఎస్, ఐదేళ్ల ఫిక్స్ డ్ డిపాజిట్, ఎన్పీఎస్ తదితర వాటిని క్లెయిమ్ చేసుకునే వీలుండదు.బడ్జెట్ లో పాత పన్ను విధానాన్ని మార్చలేదు. దీనిలో రిబేటు కారణంగా రూ.5 లక్షల వరకూ ఆదాయం పన్ను రహితంగా ఉంటుంది. అలాగే ఈ విధానంలో సెక్షన్ 80సీ కింద పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్, ఎల్ఐసీ ప్రీమియాలకు రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఉంటుంది. సెక్షన్ 80డీ కింద ఆరోగ్య బీమా ప్రీమియాలను క్లెయిమ్ చేసుకోవచ్చు. సెక్షన్ 24(బి) ప్రకారం రూ.2 లక్షల వరకూ హౌసింగ్ రుణంపై వడ్డీని మినహాయింపు లభిస్తుంది. వీటితో పాటు హెచ్‌ఆర్ఏ, ఎల్టీఏ తదితర ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఆదాయపు పన్ను నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఏడాదికి రూ.12.75 లక్షల వరకూ సంపాదించే వారికి కొత్త ఆదాయపు పన్ను విధానం చాలా బాగుంటుంది.

# పోప్, నువ్వు ప్రార్థన మొదలు పెట్టుకో

-కోహ్లీని దారుణంగా ట్రోల్ చేసిన ప్యాట్ కమిన్స్!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం ఫామ్ లో లేదన్న సంగతి తెలిసిందే. పరుగులు చేయలేక ఇబ్బంది పడుతున్నాడు. రీసెంట్ గా ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలోనూ నిరాశపరిచాడు. అయితే సాధారణంగా ఆస్ట్రేలియాతో సిరీస్ అంటే ప్రతీసారి రెచ్చిపోయి ఆడుతుంటాడు కోహ్లీ. కానీ ఈ సారి మాత్రం విఫలమైపోయాడు. ఈ నేపథ్యంలో తాజాగా విరాట్ ను ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ టీజ్ చేశాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి ఓ యాడ్ ను షూట్ చేశారు. అందులో కమిన్స్ షేవింగ్ చేసుకుంటూ అద్దంలో తనని తాను చూసుకుంటూ కనిపించాడు. ఇదే సమయంలో పలువురు స్టార్ ప్లేయర్లనూ టీజ్ చేశాడు. బెన్ స్టోక్స్, క్వింటన్ డికాక్, పోప్, కోహ్లీపై సరదాగా సైటర్లు వేశాడు. 'హాయ్ కోహ్లీ.. నువ్వు ఇలా నెమ్మదిగా ఆడటం ఇప్పటి వరకు చూడలేదు. చాలా నెమ్మదిగా ఆడావు'.. 'పోప్, నువ్వు ప్రార్థన మొదలు పెట్టుకో' అంటూ కామెడీ చేశాడు. ప్రస్తుతం ఈ వీడియోనే నెట్టింట్లో తెగ చక్కర్లు కొడుతోంది. గతంలో అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా నిర్వహించిన 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్ లో స్లోవర్ షార్టెస్ట్ డెలివరీతో ఔట్ చేశాడు. ఈ పోరులో 63 బంతులు ఎదుర్కొన్న విరాట్ కోహ్లీ 54 పరుగులు మాత్రమే చేశాడు. అలానే ఈ మ్యాచ్ లో 10 ఓవర్లు వేసిన కమిన్స్.. 34 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. పలు వ్యక్తిగత కారణాలతో లంక పర్యటనకు దూరమైన ప్యాట్ కమిన్స్.. ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా అందుబాటులో ఉండదని తెలుస్తోంది. అతడు చీలమండ సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు ఆసీస్ కోచ్ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. ఒకవేళ కమిన్స్ ఈ ట్రోఫీ ఆడకపోతే స్టీవ్ స్మిత్ లేదా ట్రావిస్ హెడ్‌లో ఒకరు కెప్టెన్ గా వ్యవహరించే అవకాశముంది.

## స్పోర్ట్స్

## ఐసీసీ ర్యాంకుల్లో నెంబర్ 2 పొజిషన్?కు అభిషేక్

జెట్ స్పీడ్‌లో ఏకంగా 38 స్థానాలు దూసుకెళ్ళాడు



ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్?లో అదరగొట్టిన సన్?రైజర్స్ హైదరాబాద్? క్రికెటర్ అభిషేక్ శర్మ తాజాగా విడుదలైన ఐసీసీ ర్యాంకుల్లోనూ దూసుకెళ్లాడు. ఏకంగా 38 స్థానాలు ఎగబాకి రెండో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. తాజాగా జరిగిన ఐదో టీ20లో సెంచరీ సాధించిన ఈ యంగ్ ప్లేయర్?, 829 పాయింట్లతో ఈ ర్యాంక్?కు చేరుకున్నాడు. అయితే టాప్ పొజిషన్?లో మాత్రం 855 పాయింట్లతో ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కొనసాగుతున్నాడు. ఇక తర్వాతి స్థానాల్లో తిలక్ వర్మ (803 పాయింట్లు), ఫిల్ సాల్ట్ (798), సూర్యకుమార్ యాదవ్ (738) ఉన్నారు. ఇదిలా ఉండగా, తాజాగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా' నిలిచిన బౌలర్ వరుణ్ చక్రవర్తి కూడా ఐసీసీ ర్యాంకుల్లో టాప్ పొజిషన్?కు చేరుకున్నాడు. మూడు స్థానాలను మెరుగుపరుచుకుని మూడో ర్యాంక్‌ను సాధించాడు. అయితే ఈ లిస్ట్?లో వెస్టిండీస్? బౌలర్ అకీల్ హుసేన్ (707 పాయింట్లు) అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇక అదిల్ రషీద్ (705), వరుణ్ చక్రవర్తి (705) పాయింట్ల పరంగా ఒకే పొజిషన్?లో ఉన్నప్పటికీ, కొద్దిపాటి తేడాతో రషీద్ రెండు స్థానంలో నిలిచాడు. ఇక 671 పాయింట్లను సాధించిన యంగ్ క్రికెటర్? రవి బిష్ణోయ్ ఈ ర్యాంకింగ్స్?లో నాలుగు ర్యాంకులను ఎగబాకి ఆరో ప్లేస్‌కు చేరుకున్నాడు. మరోవైపు టెస్టుల్లోనూ బ్యాటింగ్, బౌలింగ్ ర్యాంకులను తాజాగా ఐసీసీ అప్‌డేట్ చేసింది. ఈ క్రమంలో బౌలింగ్ విభాగంలో భారత స్టార్ బౌలర్? జస్‌ప్రీత్ బుమ్రా (908) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో బుమ్రతో పాటు రవీంద్ర జడేజా కూడా ఉన్నాడు. 745 పాయింట్లతో జడ్డూ తొమ్మిదో ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు.ఇక బ్యాటర్ల విషయానికొస్తే, ఇంగ్లాండ్? స్టార్ క్రికెటర్ జో రూట్ 895 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. అయితే ఈ సారి టాప్ -10లో కేవలం ఇద్దరు టీమ్?ఇండియా బ్యాటర్లు మాత్రమే ఉండటం గమనార్హం. యశస్వి జైస్వాల్ 847 పాయింట్లతో నాలుగో ప్లేస్?ను సాధించగా, 739 పాయింట్లతో రిషభ్ పంత్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు.

# టీ20ల్లో రషీద్ ఖాన్ నయా ప్రపంచ రికార్డు

632 వికెట్లు పడగొట్టిన పిన్న వయస్కుడు



ప్రపంచ క్రికెట్‌లో తాజాగా ఓ అరుదైన ఘనత నమోదైంది. టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ చరిత్రకెక్కాడు. సౌతాఫ్రికా వేదికగా జరుగుతోన్న %యాూ%20 లీగ్‌లో ఈ రికార్డును సాధించాడు 26 ఏళ్ల స్టార్ క్రికెటర్?. ఎంఐ కేప్‌టౌన్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రషీద్, పార్ల్ రాయల్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో టీ20ల్లో (అంతర్జాతీయ ం లీగ్‌లు) కలిపి 633 వికెట్లను పడగొట్టాడు. ఇందులో అఫ్గాన్ తరఫున మాత్రమే 161 వికెట్లు తీశాడు. మిగిలిన 472 వికెట్లు డొమస్టిక్ క్రికెట్?తో పాటు వివిధ లీగుల్లో పడగొట్టినవే కావడం విశేషం. ఇదిలా ఉండగా, 461 మ్యాచుల్లో 18.08 సగటుతోనే అత్యధిక వికెట్లను పడగొట్టి రషీద్ ఈ రికార్డును సాధించాడు. అయితే వెస్టిండీస్ మాజీ స్టార్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో 582 మ్యాచుల్లో 24.40 సగటుతో 631 వికెట్లు పడగొట్టాడు. "పదేళ్ల ముందు నేను ఈ రికార్డును సాధిస్తానని అస్సలు అనుకోలేదు. టేబుల్‌లో టాపర్‌గా నిలిచినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. డీజే (డ్వేన్ బ్రావో) టీ20ల్లో అత్యుత్తమ బౌలర్. తనను అధిగమించడాన్ని నేను ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. మున్ముందూ కూడా ఇలానే కొనసాగేందుకు నేను ప్రయత్నిస్తాను" అని రషీద్ మ్యాచ్? తర్వాత జరిగిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. అఫ్గానిస్థాన్? జట్టులో కీలక ప్లేయర్?గా రాణిస్తున్న రషీద్‌కు ప్రపంచవ్యాప్తంగానే కాకుండా భారత్‌లోనూ ఫుల్? ఫ్యాన్? ఫాలోయింగ్? ఉంది. 2015లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రషీద్ ఖాన్ గత 9ఏళ్లుగా తమ టీమ్?కు ఎన్నో గొప్ప విజయాలను అందించాడు. ముఖ్యంగా తెలుగులోనూ మంచి ఫ్యాన్? బేస్? సొంతం చేసుకున్నాడు. ప్రముఖ ఐపీఎల్? ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఇతడు చాన్నాళ్లు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పుడు గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్నాడు. గతేడాది వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. ఈ పెళ్లి వేడుకకు అఫ్గాన్ క్రికెట్ బోర్డు సీఈఓ నసీబ్ ఖాన్‌తో పాటు సీనియర్ ఆటగాళ్లు మహమ్మద్ నబీ, ముజీబ్ అర్ రెహ్మాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్ తదితరులు హాజరయ్యారు.



# నడుమందాలతో మతిపోగొట్టేస్తోన్న సొగసరి..



సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది నభా నటేష్. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా నభా షేర్ చేసిన సారీ ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి.పింక్ సారీలో వయ్యారాలతో మతిపోగొట్టేలా కనిపిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. చీరకట్టులో కుర్రాళ్లకు మెంటలెక్కిస్తోంది ఈ అమ్మడు. ప్రస్తుతం నభా షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది నభా. మొదటి చిత్రంతోనే యూత్ అడియన్స్ మనసు దోచుకుంది. గ్లామర్, యాక్టింగ్ పరంగా వెండితెరపై మాయ చేసింది నభాఆ తర్వాత రామ్ పోతినేని సరసన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టేసింది. డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ సినిమాతో నభా ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. దీంతో ఒక్కసారిగా ఇండస్ట్రీలో నభా పేరు మారుమోగింది.ఆ తర్వాత యాక్సిడెంట్ కారణంగా కొన్నాళ్లు సినిమాలకు దూరమైన నభా.. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే డార్లింగ్ సినిమాతో ్రించిన ఈ అమ్మడు.. ఇప్పుడు నిఖిల్ నటిస్తోన్న స్వయంభు చిత్రంలో నటిస్తుంది

## మొదటిసారి చైతూ రెండో వివాహం పై స్పందించిన సమంత..

### -ఒక్కసారిగా అలా అనేసింది ఏంటి?

మయోసైటీస్ వ్యాధి బారిన పడిన ఈ ముద్దుగుమ్మ చాలా రోజుల పాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చి మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. ఈ మధ్యే సిటాడెల్ హనీ బన్నీ సిరీస్ ద్వారా మంచి సక్సెస్ అందుకున్న సమంత, తన సొంత నిర్మాణ సంస్థలోనే మా ఇంటి బంగారం ప్రాజెక్ట్ చేస్తుంది.ఇక ఈ మధ్య సమంత ఎక్కువ యాడ్స్ చేస్తూ చాలా బిజీ అయిపోయింది. ఈ క్రమంలోనే పలు యూట్యూబ్ ఛానెల్స్‌కు ఇంటర్వ్యూలిస్తుంది. అయితే తాజాగా సమంత ఓ ఇంటర్వ్యూలో అక్కినేని నాగచైతన్య రెండో వివాహంపై స్పందించి, షాకింగ్ రిప్లై ఇచ్చింది.చైతూని ప్రేమించి పెళ్లి చేసుకున్న సమంత, మనస్పర్థల కారణంగా వీరు పరస్పర అంగీకారంతో విడిపోయారు. తర్వాత చైతూ శోభితాను రెండో వివాహం చేసుకున్నారు. కానీ సమంత మాత్రం సింగిల్‌గానే ఉంది.అయితే ఓ ఇంర్వ్యూలో సమంతకు ఊహించని ప్రశ్న ఎదురైంది. యాంకర్, మీ మాజీ భర్త కొత్త బంధంలోకి అడుగు పెట్టడం మీకు అసూయగా ఉందా అని అడగ్గా, దానికి సామ్ సమాధానం ఇస్తూ.. నా లైఫ్‌లో అసూయకు తావు లేదు. అసూయనే అన్ని చెడు పనులకు కారణం అవుతుందని నేను నమ్ముతాను. కాబట్టీ నాకు ఎవరిపై అసూయ లేదు.నేను నా గత కాలపు గాయాల నుంచి బయటపడానికి చాలా శ్రమించాను. నాకు ఎరిపై ఎలాంటి అసూయ ఉండదంటూ చాలా సింపుల్‌గా ఆన్సర్ ఇచ్చేసింది. దీంతో చైతూ వివాహాన్ని సమంత చాలా లైట్ తీసుకుంది. సామ్ చాలా స్ట్రాంగ్ ఉమెన్ అంటున్నారు తన అభిమానులు.

## పెళ్లైన రెండు నెలలకే భర్తకు కిర్తీసురేష్ షాక్



హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 12న అతి కొద్దిమంది సమక్షంలో కీర్తి సురేష్ వివాహం జరిగింది.తన ప్రియుడు ఆంటోనినే కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. తన 15 ఏళ్ల ప్రేమను పరిచయం చేస్తూ మహానటి కీర్తి సురేష్ సర్ ప్రైజ్ ఇచ్చింది. కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్. కొద్ది రోజుల క్రితమే తన ప్రేమికుడు ఆంటోనితో కీర్తి తన లవ్ కన్ఫర్మ్ చేసింది. మొత్తానికి గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. డిసెంబర్ 11-12 తేదీల్లో గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. పెళ్లికి సంబంధించిన పనులన్నీ కీర్తి సురేష్ దగ్గరుండి చూసుకుంది.మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేష్, తర్వాత తన భర్త ఆంటోని సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ భర్తకు లిప్‌లాక్ ఇచ్చింది. ఇక పెళ్లి తతంగం ముగియగానే కీర్తి సురేష్ తిరిగి తన సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది. ఈ ఏడాది కీర్తి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే.బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి బేబీ జాన్ అనే సినిమాలో నటించింది. అయితే గతేడాది చివర్లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో కీర్తి సురేశ్‌కు నిరాశ తప్పలేదు. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్లు తాళిబొట్టుతో కనిపించింది కీర్తి సురేష్. మోడ్రన్ డ్రెస్‌లో కనిపించిన కీర్తి తన తాళిబొట్టును ప్రదర్శించేందుకు ఆసక్తిని కనబరిచింది.కీర్తి సురేష్ మోడ్రన్ అమ్మాయే అయినా ఇలా తాళిబొట్టును గౌరవించడాన్ని చాలామంది ప్రశంసించారు.అయితే ఇప్పుడు మెడలో తాళిబొట్టుతో కనిపించకుండా అమ్మడు దర్శనం ఇచ్చింది. ఈ మధ్య భర్తతో కలిసి చేసిన ఫొటోషూట్‌ను తన సోషల్ మీడియాలో కీర్తి సురేష్ షేర్ చేయడం జరిగింది. ఈ ఫొటోల్లో కీర్తి మెడలో తాళిబొట్టు లేకుండ కనిపించింది. దీంతో నెటిజన్లు ఆమెపై గట్టిగానే విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు నెలలకే మెడలో తాళిబొట్టు బరువైందా అంటూ కీర్తి సురేష్‌ను నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. మరి విమర్శకుల చేస్తోన్న ట్రోల్స్‌పై కీర్తి ఎలా స్పందిస్తుందో చూడాలి.




## త్వరలో ప్రేక్షకుల ముందుకు మంగళవారం-2

గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన “మంగళవారం” సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి ‘మంగళవారం’ సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం-2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా ‘మంగళవారం’ సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట.సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఇదిలా ఉండగా ఆ ఊరి ప్రజలు జట్లు జట్లుగా చీలిపోయి ఎవరు ఇలా గోడమీద రాస్తున్నారు, ఎవరు హత్యలు చేయిస్తున్నారో తెలుసుకుందామని రాత్రిపూట గస్తీ తిరుగుతూ వుంటారు. ఇంతకూ ఆ గోడ మీద రాస్తున్నది ఎవరు? ఎందుకు మంగళవారమే ఆ హత్యలు జరుగుతున్నాయి? ఆ ఊరి నుండి వెలివేయబడిన శైలూ (పాయల్ రాజపుత్) కి ఈ హత్యలకు సంబంధం ఏమైనా ఉందా? జమీందారు దేవుడిని నమ్మడు, కానీ అతని భార్య (దివ్యా పిళ్ళై) ఆ వూర్లో అమ్మవారి జాతరకు అయ్యే ఖర్చు ఇస్తూ ఉంటుంది, ఆమె పాత్ర ఏంటి? శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా,

## జపాన్‌లో విడుదలకానున్న నాని సినిమా..

### -పక్కా వర్కౌట్ అవుతుందంటున్న ఫ్యాన్స్



నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. వరుసగా హిట్స్ కొడుతూ దూసుకుపోతున్నాడు నాని. దసరా సినిమా నుంచి మొదలు పెట్టి హాయ్ నాని, సరిపోదా శనివారం సినిమాలతో హిట్స్ అందుకున్నాడు. నాని ప్రస్తుతం హిట్ 3 సినిమా చేస్తున్నాడు. నాని ప్రొడక్షన్ హౌస్ లో హిట్ సినిమా సీక్వెల్స్ తెరకెక్కుతున్నాయి. అలాగే ఈసారి నాని హిట్ 3 సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. సరిపోదా శనివారం సినిమాతో నాని మంచి విజయాన్ని అందుకున్నాడు. సరిపోదా శనివారం సినిమా వందకోట్లకు పైగా వసూల్ చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక నాని ఇప్పుడు హిట్ 3 తర్వాత దసరా దర్శకుడితో మరో సినిమా చేస్తున్నాడు. ఇదిలా ఉంటే నాని సినిమా ఇప్పుడు జపాన్ లో విడుదలకు రెడీ అవుతుంది. ఈ మధ్య కాలంలో మన టాలీవుడ్ సినిమాలు జపాన్ లోనూ విడుదల అవుతున్నాయి. రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి సినిమా జపాన్ లో విడుదలై మంచి కలెక్షన్స్ సొంతం చేసుకుంది. అక్కడి ప్రేక్షకులను కూడా విపరీతంగా ఆకట్టుకుంది. అంతకంటే ముందు సూపర్ స్టార్ రజినీకాంత్ ముత్తు సినిమా కూడా అక్కడ బ్లాక్ బస్టర్ అయ్యింది. ఇక బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలు కూడా జపాన్ లో విడుదలయ్యాయి. అక్కడి ప్రేక్షకులు కూడా మన సినిమాలను ఆదరిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ సమయంలో రాజమౌళి, ఎన్టీఆర్, రామ్ చరణ్ జపాన్ వెళ్లి మరీ ప్రమోషన్స్ చేశారు. మొన్నీమధ్య విజయ్ సేతుపతి నటించిన మహారాజ సినిమా కూడా జపాన్ లో విడుదలైంది. ఇక ఇప్పుడు నాని నటించిన సరిపోదా శనివారం సినిమా కూడా జపాన్ లో విడుదలకు రెడీ అయ్యింది. ఫిబ్రవరి 14న ఈ సినిమాను జపాన్‌లో రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు. అయితే ఈ సినిమా జపాన్ లో ప్రేక్షకులను ఎలా ఆకట్టుకుంటుందో చూడాలి. యాక్షన్ ఎంటర్టైనర్ కాబట్టి జపాన్ ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**